

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 16, నవంబర్ 2023 | 16 పేజీలు


## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

అక్రమ డబ్బు, మద్యం పంపిణీ చేస్తే సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు
ఎన్నికల పరిశీలకులు నవీన్ బన్సల్



ములుగు, నవంబర్ 15, ప్రభాతవార్త

ములుగు నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల టీములు చర్యలు తీసుకోవాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు నవీన్ బన్సల్ అన్నారు. కలెక్టర్ చాంబర్‌లో బుధవారం ఎన్నికల పోలీస్

9లో..

## ప్రగతి భవన్‌లో ప్రజలకు.... ప్రవేశం లేదు

16 పేజీలో...



- పల్లా, ముత్తిరెడ్డిల భాగోతం గడిలోని దొరకు తెలుసు..!!
- జనగామ పోరాటాలకు, కాంగ్రెస్‌కు అడ్డా
- టీపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :

జనగామ జిల్లాలో రజాకార్ల పోరాటంలో ముందుండి ఎదురొడ్డిన వీరుల అడ్డా అని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం జనగామ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకోసం నిర్వహించిన సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ జనగామ సభలోజన సందోహాన్ని చూస్తుంటే కాలనాగుల పనిపట్టడానికి పుట్టలోనుంచి చీమలు బయటకు వచ్చినట్లు ఉందని, జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఓడించి బొందపెట్టడానికి వచ్చిన మీకు అభినందనలు అని తెలిపారు. ఈ ప్రాంతంలో పొన్నాల లేడని ఇక్కడ ఇబ్బంది జరుగుతుందేమోనని అనుకున్నానని, కానీ మిమ్మల్ని చూశాక ధైర్యం వచ్చిందన్నారు. కన్నతల్లిలాంటి పార్టీని, కార్యకర్తలను మోసం చేసిన వారిని బండకేసి కొడతామని నిరూపించారన్నారు. కేసీఆర్ పంచాన మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య చేరితే ఆయన గౌరవం ఏమైనా మిగిలిందా అని విమర్శించారు. ఈ ప్రాంతంలో మట్టికి ఒక పౌరుషం ఉందని, దొరల రాజ్యాంపై పోరాటం చేసి ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర ఈ ప్రాంతానిదన్నారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలను మోసం చేసిన పొన్నాల అమెరికాలో మాట్లాడుకుని కేసీఆర్ పంచాన చేరాడని, జనగామ ప్రజలు లక్షకోట్లు దోచుకున్న దొంగవైపు ఉంటారో ధర్మంవైపు ఉంటారో తేల్చుకోండి అన్నారు. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రగతి భవన్‌లోకి కాంట్రాక్టర్లకు తప్ప ఎవరికీ ప్రవేశం లేదని, ప్రజలకు ప్రవేశం లేని ప్రగతి భవనం ఉంటే

వివరాలు 9లో..

## గత కాంగ్రెస్.. కష్టాలు వద్దు



వివరాలు 2లో..

### మరింత అభివృద్ధితో ముందుకెళదాం: మంత్రి ఎర్రబెల్లి



ప్రభాతవార్త- పాలకుర్తి:

గత కాంగ్రెస్ అరవై ఏండ్ల పాలనలో మనం పడ్డ పాట్లు కష్టాలు మరెన్నడు రాకూడదని బిఆర్ఎస్ పాలనను కొన సాగిస్తూ మరింత అభివృద్ధితో ముందుకు కొన సాగాలని పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి గ్రామీణ మంచినీటి, గ్రామాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని సిరిసన్నగూడెం, కుంభాల కుంట తండాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తండాల ప్రజలు ఎర్రబెల్లికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు తండాల పరిస్థితి ఎట్టుండే... ఇప్పుడు అభివృద్ధిలో గ్రామాలకు ధీటుగా ఉన్నాయన్నారు. ఆనాడు త్రాగు నీళ్ల కోసం ఎంత కష్టపడ్డారు.. ఈ నాడు రెండు పంటలకు సరిపడా చెరువలల్లో నీళ్లను, భూగర్భ జలాలను, ఎస్సారెస్పీ కాల్వల ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని

9 పేజీలో...

## అచ్చుతప్పులను గుర్తించి తక్షణమే... సవరణ చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

సాధారణ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ విరమణ చివరి రోజు కార్యక్రమంలో బుధవారం జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో పోటీలో ఉన్న అభ్యర్థులు అఫిడవిట్ పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోటీలో ఉన్న అభ్యర్థుల

## జిల్లా వ్యాప్తంగా ఎన్నికల బరిలో 53 మంది అభ్యర్థులు

19మంది నామినేషన్ల ఉపసంహరణ

ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో జరిగే ఎన్నికలకు మొత్తం 99మంది నామినేషన్లు దాఖలు చేయగా సోమవారం

## ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం.. అప్రమత్తంగా ఉండాలి

16లో...



# గొల్ల కురుమల అభివృద్ధిపై కేసిఆర్ ప్రత్యేక దృష్టి

**- ఆరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం**
**- గొల్లకురుమలంటే ప్రత్యేక అభిమానం: మంత్రి ఎర్రబెల్లి**

ప్రభాతవార్త- పాలకుర్తి:

గొల్ల కురుమల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు





అన్నారు. బుధ వారం పాలకుర్తి మండల కేంద్రంలో నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దీంతో అడుగడుగున ఒగ్గు కళాకారుల నృత్యాలతో, ఆటపాటలతో, సన్ప్రదాయ బద్దంగా డప్పు చప్పుళ్లతో నీరాజనం పలికి గొల్ల కురుమ కులస్తులు రలారే ఫేమ్ గంగ ఫోక్ సాగర్ కను కవ్వ పాటలు పాడుతూ వచ్చి జన సందోహాన్ని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా పాలకుర్తి కేంద్రంలో భశర్ధ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన గొల్ల కొరుమల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ యాదవులు, కురుమలే నన్ను పెంచి పెద్ద చేసారు. మా ఇంట్లో పనిచేసే వాళ్లంతా యాదవులు, మా నాన్న వాళ్ల సేవ మెచ్చి భూమికూడా దానం చేశాడన్నారు. గొర్లు ఇచ్చి ఆర్థికంగా కేసిఆర్ ఆదుకున్నాడన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు ఏమైనా చేసిందా అన్నారు. పెన్షన్లు, కరెంటు, నీళ్లు, ఇంకా మీరు అన్ని వర్గాలు ఆర్థికంగా ఎదగానికి రకరకాల పథకాలు ప్రవేశపెట్ట మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ సీజన్‌లో చర్లలో పూడికలు తీసుకునే వాళ్లం... కానీ పాలకుర్తి నియోజకవర్గంలో చెక్‌డ్యామ్‌లు కట్టుకోవడం వల్ల మన భూగర్భ జలాలు పెరిగి నీళ్ల కొరత లేకుండా చేయగలిగామన్నారు. ఓటర్లు సరైన విధంగా ఆలోచన చేసి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మీ ఆశీర్వాదంతో మరోసారి ఎమ్మెల్యే గెలిచి



అభివృద్ధిలో పాలకుర్తి నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకెళుతానన్నారు.

# గత కాంగ్రెస్ కష్టాలు వద్దు

**మొదటి పేజి తరువాయి**

ఆయన గుర్తు చేశారు. మిషన్ భగీరథతో ఇంటింటికి మంచినీళ్లు అందుతున్నాయన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దామన్నారు. విద్యా, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. గిరిజన బిడ్డలు రిజర్వేషన్ పెంపుతో డాక్టర్లు అయ్యారన్నారు. గిరిజన గూడెలకు, తండాలకు త్రీఫేజ్ కరెంటు ఏర్పాటు చేశారన్నారు. మళ్లీ కేసిఆర్ వస్తే గిరిజన బందు ఇస్తారన్నారు. గ్రామ పంచాయతీలు, కొత్తవి కట్టుకుంటున్నామని, అలాగే ఎన్నికల్లో గెలువగానే ప్రతి రేషన్ కార్డు ఉన్న వారికి సన్నబియ్యం ఇస్తామని, గ్యాస్‌సిలెండర్ 400లకే ఇస్తామన్నారు. సరైన ఆలోచన చేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని







అత్యధిక మెజార్టీతో ముందుకు తీసుకెళ్లాలన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలి మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీంలు

**జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలని మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీంలకు జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.బుధవారం రోజున ఐడివోసిలోని సమావేశ మందిరంలో ఎన్నికల కమీషన్ పరిశీలకులతో కలిసి కోరుట్ల,జగిత్యాల,ధర్మపురి నియోజకవర్గాల మాడల్ కోడ్ కండక్ట్ టీంలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు టీంలోని అధికారులు వారి విధులను సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసే వారి పట్ల నిఘా ఉండాలని,ఓటర్లను భయభ్రాంతులకు గురి కాకుండా యంసిసిటీంలు పర్యవేక్షించాలని అన్నారు.క్షేత్రస్థాయిలో టీంలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు.ఎన్నికల కమీషన్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.కోరుట్ల నియోజకవర్గం సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా,జగిత్యాల,ధర్మపురి,సాధారణ పరిశీలకులు హెచ్.బసవ రాజేంద్ర,వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్,వివిధ నోడల్ అధికారులు,మాస్టర్ ట్రైనర్,యంసిసి టీంలు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రలోభాలకు లొంగకుండా,నైతికంగా,నిర్భయంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలి**

**జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా,నైతికంగా,నిర్భయంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.బుధవారం రోజున ఐడివోసిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల పరిశీలకులతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు భయం లేకుండా,ప్రలోబాలకు లొంగకుండా,వ్యక్తిగత దూషణలకు పాల్పడకుండా నిర్భయంగా ఓటు వేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లకు వివరించాలని సూచించారు.డబ్బు,మద్యం,బహుమతులు తదితర ఏ రూపేనా తీసుకున్నా,ఇచ్చినా వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈనెల 30న జరుగనున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని కోరుట్ల,జగిత్యాల,ధర్మపురి శాసనసభ నియోజకవర్గాల ఎన్నికలు ప్రశాంతంగా,పారదర్శకంగా,నిర్వహించే విధంగా జిల్లా యంత్రాంగానికి తోడ్పాటు అందించాలని అన్నారు.జిల్లాలో ఈనెల10వ తేది నాటికి 6,99,203 మంది ఓటర్లు ఉన్నారని,అందులో 3,37,919 పురుషులు,3,61,254 మంది మహిళలు,30 మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారని తెలిపారు.జిల్లాలో 785 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,అందులో కోరుట్ల నియోజకవర్గాల్లో 262,జగిత్యాల నియోజకవర్గంలో 254,ధర్మపురి నియోజకవర్గంలో 269 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు.ఓటర్ల జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఉచితంగా,ఇతర పార్టీలకు సంబంధిత ధర చెల్లించినచో జాబితాను అందజేస్తామని తెలిపారు.పోలింగ్ సామాగ్రి పంపిణీ,రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.సువిధ యాప్ ద్వారా రాజకీయ పార్టీలు ప్రచార,ఇతర అనుమతులకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.సి విజిల్ యాప్ రాజకీయ పార్టీల ప్రతినిధులు,అభ్యర్థులు ప్రతి ఒక్కరు డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.ప్రచార కరపత్రాలు,పోస్టర్లు,స్టిక్కర్లు,ఫ్లెక్సీలు,తదితర ప్రచారానికి సంబంధించిన వాటికి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ముందస్తు అనుమతి పొందాలని తెలిపారు.జిల్లాలో మొత్తం 64 నామినేషన్లు రావడం జరిగిందని,ఇందులో కోరుట్లలో 25,జగిత్యాలలో 21,ధర్మపురిలో 18 నామినేషన్లు రావడం జరిగిందని తెలిపారు.కోరుట్ల నియోజకవర్గంలో పలు కారణాల వల్ల 5 నామినేషన్లు రిజెక్టు కావడం జరిగిందని,ఒక నామినేషన్ అభ్యర్థి ఉపసంహరించుకోవడం జరిగిందని,జగిత్యాలలో 2 నామినేషన్లు పరిశీలనలో తొలగించడం జరిగిందని వివరించారు.పార్టీల ప్రతినిధులకు కరదీపికలను ప్రవర్తన నియమావళి,తదితర ఎన్నికలకు సంబంధించిన పుస్తకాలను అందించడం జరిగిందని తెలిపారు.అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఏ రోజుకు ఆ రోజు రిజిష్టర్‌లో నమోదు చేసుకోవాలని,10 వేల రూపాయలలోపు లావాదేవిలను నగదుగాను,10 వేలకు రూపాయలకు మించి జరుపు లావాదేవీలను డిజిటల్ పద్దతిలో నిర్వహించాలని పేర్కొన్నారు.అభ్యర్థులు వారికి సంబంధించిన క్రిమినల్ కేసుల ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఫారం-12 ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిఏపారు.80 ఏళ్లకు పైబడిన వయోవృద్దులకు,40 శాతం పైబడిన అధికారుల ద్వారా పంపిణీ చేస్తూ ఆయా ఓటర్ల సంతకాలను రిజిస్టర్లో తీసుకోవడంతో పాటు ఆ ఇంటిలో ఓటర్ల వివరాలు,మరణించిన,శాశ్వతంగా,వెళ్లిపోయినా వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల అధికారులకు ఏమైనా ఫిర్యాదులు చేయదలిస్తే 1950,టోల్‌ఫ్రీ నెంబర్ 18004257620, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని తెలిపారు.కోరుట్ల నియోజకవర్గం సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని అన్నారు.

## పురుగుల మందు సేవించి ప్రేమ జంట ఆత్మహత్య





ఏటూర్నాగారం, నవంబర్ 15, ప్రభాతవార్త: ఏటూర్నాగారం మండల కేంద్రానికి చెందిన బెజ్జంకి రాజేష్ , కమలాపూర్‌కు చెందిన శిరీష అనే ప్రేమ జంట మంగళవారం సాయంత్రం మంగపేట మండలంలోని మల్లూరు సమీపంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు స్థానిక సమాజిక వైద్య శాలకు తరలించగా, పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజిఎంకు తరలించారు. బుధవారం ఉదయం ఇరువురు మృతి చెందారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన ఇసుక లారీ

**-అక్కడికక్కడే ఒకరు మృతి -క్యాబిన్లో చిక్కుకున్న లారీ డ్రైవర్**

**-మూడు గంటల పాటు శ్రమించి డ్రైవర్‌ని సురక్షితంగా కాపాడిన ఏటూర్‌నాగారం పోలీసులు**







ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామానికి సమీపంలో గల బృహస్పతి పల్లె ప్రకృతి వనం వద్ద బుధవారం మధ్యాహ్నం ఇసుక లోడ్‌తో వస్తున్న లారీ ఒక్కసారిగా స్టీరింగ్ ఊడిపోవడంతో ఇసుక లారీ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో ఇసుక లారీలో ప్రయాణిస్తున్న మంగపేట మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన పెయింటర్ కొత్తపల్లి సమ్మయ్య(55) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కుటుంబం హైదరాబాదుకు వలస వెళ్లి అక్కడే జీవనం గడుపుతున్నాడు. దీపావళి పండుగకు కోమటపల్లి గ్రామం వచ్చి అనంతరం తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా ఏటూరునాగారం చెక్ పోస్ట్ వద్ద వాజేడు మండలంలంలని ధర్మారం ఇసుక క్వారీ నుండి లోడుతో వస్తున్న లారీ ఆపి లారీ ఎక్కి మూడు కిలోమీర్ల దూరం కూడా ప్రయాణం చేయకుండానే మృతి ఒడిలోకి చేరుకున్నాడు. టిఎస్ 15 యుసి 5229 నెంబర్ గల లారీ జహీరాబాద్‌కు చెందిన యజమాని సామెల్, కర్ణాటకకు చెందిన యశ్వంతును డ్రైవర్‌గా పెట్టుకున్నాడు. ధర్మారం ఇసుక క్వారీలో లోడ్ చేసుకొని ఏటూర్‌నాగారం చేరుకొని చెక్ పోస్ట్ వద్ద ఓ వ్యక్తి లారీ ఆపి ఎక్కడంతో కొంత దూరం ప్రయాణించగా లారీ స్టీరింగ్ ఒకసారిగా ఊడిపోగా అదుపుతప్పిన లారీ చెట్టును ఢీ కొట్టిన సమయంలో లారీ డ్రైవర్ యశ్వంత్ లారీలో ఇరుక్కుపోయారు.

**-క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను కాపాడిన పోలీసులు**

ఏటూరునాగారం సిఐ మండల రాజు, ఎస్ఐ కృష్ణ ప్రసాద్ సివిల్ పోలీసులు సమాచారం అందుకొని హుటా హుటిన చిన్నబోయినపల్లి ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడికక్కడే ఒకరు మృతి చెందడం, లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతు ఒడడంతో వెంటనే స్పందించిన పోలీసు అధికారులు రెండు జెసిబిలు, వాటర్ ట్యాంకర్, గ్యాస్ కట్టర్‌ని తీసుకొని వచ్చి మూడు గంటలపాటు గ్రామస్తుల సహాయ సహకారాలు తీసుకొని శ్రమించి లారీ డ్రైవర్ యశ్వంత్‌ను క్యాబిన్‌లో నుండి సురక్షితంగా బయటకు తీసి లారీ డ్రైవర్ ప్రాణాలను కాపాడారు. వెంటనే 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం ఏటూర్ నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. లారీ డ్రైవర్ ప్రాణాలు కాపాడడం కోసం మూడు గంటలు కష్టపడి శ్రమించి లారీ డ్రైవర్ ప్రాణాలు కాపాడిన సిఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బందిని గ్రామస్తులు, అటువైపు వెళ్తున్న వాహనదారులు, బాటసారులు అభినందించారు.

## దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం



ఆలేరు, నవంబర్ 15, ప్రభాతవార్త: దివ్యాంగుల జీవితాలలో వెలుగు నింపుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కే ఉందని ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దివ్యాంగులను మోసం చేసాయని కేవలం 500 రూపాయల పిన్షన్ ఇచ్చేవి అన్నారు. ఇప్పుడు కేసీఆర్ అధికారంలోకి వచ్చాక 4000 రూపాయలు ఇస్తున్న ఘనత వారికే ఉందన్నారు. మళ్లీ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి గెలవగానే 6000 రూపాయలు వికలాంగులకు చేస్తున్నామని హామీ ఇచ్చారన్నారు. ఆలేరు టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపలి చక్రధర్‌రెడ్డి, సంఘం జిల్లా నాయకులు బండ జాంగిర్, ఎండీ ఫయాజ్, నీల రామన్న, గుజ్జ అశోక్, వికలాంగుల తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ డైమండ్ ఇవంజిలికల్ మినిస్ట్రీలో ఘనంగా వార్షికోత్సవం



పెన్‌పహాడ్, నవంబర్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని దూపహాడ్‌లో గ్రేస్ డైమండ్ ఇవాంజెలికల్ మినిస్ట్రీలో ఎనిమిదవ వార్షికోత్సవాన్ని మినిస్ట్రీ ఫౌండర్ రెవ దేవ తోటి జాన్ ప్రకాష్ పద్మారాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ ప్రకాష్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధలు అనుసరణీయమని అన్నారు. సంఘ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఇందులో బాగంగా దంపతుల అన్యోన్యతపై చక్కటి సందేశాన్ని అందించారు. అనంతరం వార్షికోత్సవాల సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులకు భక్తులకు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు పాల్గొని వార్షికోత్సవం సందర్భంగా క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ పాల్, కత్తి ఉపేందర్, ప్రబుదాస్, వెంకటేశ్వర్లు, హవేల, క్రిస్టోఫర్, గిద్యోన్, జేమ్స్ ఆనంద్, చిరంజీవి, శ్రీనివాస్, ఆశీర్వాద, జాషువా, యవ్వస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గంజాయిని తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



చెన్నారావుపేట, నవంబర్ 15, ప్రభాతవార్త: అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. నెక్కొండ సిఐ హతిరామ్‌తో కలిసి మండలంలోని అమీన్‌పేట గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ చేయడం జరిగిందన్నారు. నర్సంపేట వైపు వెళుతున్న ఓ వ్యక్తి అనుమానస్పదంగా కనిపించాడన్నారు. అతడిని తనిఖీ చేసి విచారించామన్నారు. అతని వద్ద బాగ్యులో ఉన్న 9 కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు దీని విలువ రూ.2,37,500 ఉంటుందన్నారు. బీహార్ రాష్ట్రానికి చెందిన శత్యేంద్రప్రా అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణం నుండి ఎండుగంజాయిని తీసుకొచ్చారన్నారు. తహసీల్దార్ ఫణికుమార్ సమక్షంలో విచారణ పూర్తి చేయడం జరిగిందన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.

## సునీత గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

ఆలేరు, నవంబర్ 15, ప్రభాతవార్త: ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్ పేట బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, మాజీ సర్పంచ్ జంపాల దశరథ ఆధ్వర్యంలో కరపత్రాలతో కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని బుధవారం రోజున పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య, ఏఎంసీ డైరెక్టర్ కుండె సంపత్, సింగల్ డైరెక్టర్ కుళ్ల సిద్దులు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ కుళ్ల వెంకటేష్, యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, కార్యదర్శి ముద్దపాక విజయ్, రాయపురం శ్రీనివాస్, వట్టిపల్లి మల్లేష్, రాములు, వస్పరి బాలనర్సయ్య, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు బరిలో 21 మంది అభ్యర్థులు

ఆలేరు, నవంబర్ 15, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బాగంగా ఆలేరు నియోజకవర్గంలో 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 31 మంది అబ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించగా సోమవారం రోజు జరిగిన స్కూటీనిలో 9 మంది తిరస్కరణకు గురయ్యారు. నామినేషన్ల ఉపసంహరణకు బుధవారం చివరి రోజు కావడంతో స్వతంత్ర అభ్యర్థి సునీత పోటీ నుంచి విరమించుకోగా 21 మంది బరిలో నిలిచారు. వారిలో ఉన్న పదిమంది స్వతంత్ర అబ్యర్థులు కావడం విశేషం, 2018 ఎన్నికల్లో 14 మంది పోటీలో ఉండగా, ఈ సారి మాత్రం 21 మంది బరిలో నిలిచారు. వారి వివరాలు గొంగిడి సునీత, బిఆర్ఎస్, బీర్ల ఐలయ్య కాంగ్రెస్, పడాల శ్రీనివాస్ బిజెపి, కందడి మణిపాల్‌రెడ్డి, గడ్డమీది శ్రావణి, ఏడీఆర్, పెంట రమేస్ బిఎంపీ, పెల్లెపల్లి ప్రహ్లాద, బుగ్గ శ్రీకాంత్, విద్యార్థి రాజకీయ పార్టీ, రసాల వినోద్‌కుమార్, శిఖ శ్రీనివాస్, యగ తులసి, పార్టీ, నువ్వు శివకుమార్, స్వతంత్రులు: కొలిపాక బాలరాజు, గుజ్జుల రామచంద్రారెడ్డి, గున్నా శ్రీదేవి, జలిగాం శ్రీకాంత్, దరావత్ గోపినాయక్, పాలడుగు ఉపేంద్ర, బూక్య గణేష్, మొరిగాడి కృష్ణ, వెల్ల శ్రీనివాస్‌రెడ్డి, సుంచు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

త్రిపురారం,15నవంబర్,ప్రభాతవార్త: ఈ నెల 30న నిర్వహించనున్న శాసన సభ ఎన్నికల్లో వినియోగించే పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనపై బుధవారం జోనల్ అధికారి వెంకట రవీందర్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల వనరుల కేంద్రం, బెజ్జికల్ ,మర్రిగూడెం పోలింగ్ కేంద్రాలను ఆయ పరిశీలించి అక్కడి వసతులపై ఆరా తీశారు.

# ఓసీ-3 పనులను అడ్డుకున్న కొండంపల్లి గ్రామస్తులు

**-గ్రామాన్ని తరలించాలని డిమాండ్**
**-తరలించే గ్రామానికి రూ.2కోట్ల 30లక్షలతో రోడ్డు ఎందుకని అధికారులకు ప్రశ్న**

భూపాలపల్లి (గణపురం), నవంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని బసవరాజుపల్లి శివారులోని కేటీకే ఓసీ-3 పనులను బుధవారం కొండపల్లి గ్రామస్తులు అడ్డుకుని నిలిపివేశారు. కొన్నంపల్లి గ్రామస్తుల సమాచారం మేరకు..గత కొద్ది సంవత్సరాలుగా భూములు, ఇండ్లు కోల్పోయిన టువంటి కొండంపల్లి గ్రామస్తుల ఇండ్లను తీసుకోకుండా సింగరేణి యాజమాన్యం అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామాన్ని తరలిస్తామని సింగరేణి యాజమాన్యం హామీ ఇచ్చి ఇప్పుడు నగరంపల్లి నుండి కొండంపల్లికి వచ్చే రోడ్డును తీసేసి.. అప్పయ్యపల్లి నుండి కొండపల్లికి గ్రామానికి నూతనంగా రోడ్డు నిర్మించేందుకు 2కోట్ల 30లక్షలకు టెండర్లు పిలవడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. గ్రామాన్ని సింగరేణి తరలిస్తామని గ్రామస్తులకు తెలిపాక ప్రజలే లేనిది రోడ్డు నిర్మాణం చేపట్టడం ఎందుకని సింగరేణి అధికారులను గ్రామస్తులు ప్రశ్నించారు. బ్లాస్టింగ్ శబ్దాలకు, దుమ్ముకు గ్రామంలోని ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని వారి ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం ఎన్నో రోజుల నుండి కొండపల్లి గ్రామాన్ని తలలిస్తాం అని చెబుతుందని గ్రామాన్ని వెంటనే తరలించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అనంతరం కేటీకే ఓసి త్రీ మేనేజర్ భానుచందర్, శ్రీనివాస్ గ్రామస్థులతో మాట్లాడి తమ సమస్యలను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తామని నచ్చజెప్పడంతో గ్రామస్తులు వెళ్లిపోయారు. ఈకార్యక్రమంలో దాసరి లక్ష్మయ్య, ఉపసర్పంచ్ సుంకరి మాధవరెడ్డి, సుంకరి రాజిరెడ్డి, చిత్తరి నాగరాజు, సుంకరి సరేంద్రరెడ్డి, దాసరి మహేష్, ఎడ్ల ఉప్పలయ్య, దాసరి రాజయ్య పాల్గొన్నారు.



# ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ




కాటారం, నవంబర్ 15, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో బుధవారం మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ మండల పరిషత్ కాటారం ఆవరణలో మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ యం.శంకర్ నాయక్ మాట్లాడారు. 18సంవత్సరాలు పూర్తయిన ఓటు హక్కు కలిగి ఉన్న యువతీ, యువకులు అందరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఓటు హక్కు పవిత్రమైనదని వరిపాలన విధానానికి ఆయుధంలాంటిదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛంగా వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందన్నారు. అనంతరం ఉద్యోగులందరూ మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు వినియోగించుకొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్య క్రమంలో ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, యంపిఓ రామిడి ఉపేంద్రయ్య, ఏపిఓ నేరెడ వెంకన్న, యంపిడిఓ సీనియర్ సహాయకులు రవిశంకర్, టైపిస్ట్ విద్యానంద్, ప్రధానోపాధ్యాయులు సెకీల్ హైమద్, ఉపాధ్యాయులు పరంసింగ్, సుజాత, పంచాయతీ కార్యదర్శి ఎండి షఫీర్ ఖాన్, విద్యార్థులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల దృష్ట్యా సంకత్ర్పవర్తనతో మెదలాలి

**-కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు**

మహాముత్తారం, నవంబర్ 15, ప్రభాతవార్త

ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు అన్నారు. బుధవారం మహాముత్తారం మండలంలోని మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలైన సింగంపల్లి, కనుకునూర్ గ్రామాల్లో మాజీ మావోయిస్టులు, సానుభూతి పరులతో మాట్లాడారు. ఈసందర్భంగా సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ..ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మహాముత్తారం (అడవి ముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి, సివిల్ సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.



# ఫ్లాగ్ మార్చ్‌ని ప్రారంభించిన డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి

మహాముత్తారం, నవంబర్ 15, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్నికల దృష్ట్యా ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమన్ని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, మహాముత్తారం(అడవిముత్తారం), కాళేశ్వరం, కాటారం, కొయ్యూర్ ఎస్ఐలు సుధాకర్ దాసరి, లక్ష్మణ్‌రావు, మ్యాక అభినవ్, సిఆర్‌పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## ఓటు హక్కు ప్రాధాన్యతపై తెలియజేయాలి

**-మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**




మహాముత్తారం, నవంబర్ 15, ప్రభాతవార్త

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటువేసే విధంగా దమవంతు బాధ్యతగా చైతన్యం తీసుకురావాలని మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముఖ్య కార్యనిర్వాహణాధికారి, స్వీప్ నోడ్ అధికారి యల్.విజయలక్ష్మీ ఆదేశాల మేరకు మహాముత్తారం మండల పరిధిలోని దొబ్బలపాడ్ మోడల్ స్కూల్‌లో, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మానవహారంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 30వ తేదీన జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించి ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తహశీల్దారన డి.శ్రీనివాస్, యంపిఓ యం.శ్రీనివాస్ రావు, ఏపియం రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షునిగా స్వామి

కాటారం, నవంబర్ 15, ప్రభాతవార్త



తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం(540) జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా కాటారం ప్రభుత్వ జూనియర్ కళశాలలో తెలుగు అధ్యాపకులుగా పని చేస్తున్న బి.స్వామిని నియ మిస్తున్నట్లు ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బరిగెల నారాయణ ప్రకటనలో తెలిపినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా స్వామి మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం, వారి సమస్యల కొరకు, వారి అభివృద్ధి కొరకు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి తనవంతు కృషిని అందిస్తానని తెలిపారు. నాపై విశ్వాసం ఉంచి జిల్లా అధ్యక్షునిగా చేసిన రాష్ట్ర అధ్యక్షులకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు ప్రకటించారు. సంఘం మరింత అభివృద్ధి చెందే విధంగా నాసహాయ సహకారం ఉంటుందని తెలిపారు.

## కోటగుళ్లకు దాన, నూనె వితరణ

భూపాలపల్లి (గణపురం), నవంబర్ 15, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు గణపురం మండలకేంద్రానికి చెందిన దూలం సంజన, తిరుపతి గౌడ్ దంపతుల కూతురు అశ్విత జ్ఞుదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఆలయానికి దాన బస్తాలను దీపోత్సవానికి నూనె క్యాన్‌లను అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి దానా బస్తాలను నూనె, క్యాన్‌లను అందజేసిన తరుపతి గౌడ్, సంజన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# అభివద్ధికి ఆమడ దూరంలో జంట నగరాలు

ప్రభాతవార్త-బాలసముద్రం:

రాష్ట్ర రాజధాని తరువాత అతిపెద్ద త్రినగరిగా ప్రసిద్ధి గాంచిన వరంగల్, హన్మకొండ, కాజీపేట నగరాలు పూర్తిగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ఎంసిపిఐ(యు) వరంగల్ పశ్చిమ మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి అన్నారు. బుధవారం బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్‌ని కలిసి మద్దతు కోరారు. వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎంసిపిఐయు అభ్యర్థిగా పోటీలో ఉన్న అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డిఎస్) రాష్ట్ర ప్రదాన కార్యదర్శి, ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున ముదిరాజ్‌ని ప్రజలు ఆదరించాలని గెలిపించాలని ఎంసిపిఐయు హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంస రెడ్డి పిలుపునిచ్చారు. కాకతీయ కళా వైభవం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి నోచుకోలేదు అని కాజీపేట రైల్వే జంక్షన్ రోజు రోజుకు నిర్వీర్యం అవుతుంటే, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటులో నిర్లక్ష్యం జరుగుతున్న ఈ



ప్రాంత ప్రజా ప్రతినిధులు పట్టించుకోవటంలో పూర్తిగా వైఫల్యం చెందారని, పారిశ్రామిక అభివృద్ధి లేకపోవటంతో నిరుద్యోగం ఈ ప్రాంతంలో స్వైర విహారం చేస్తున్నది అని కాకతీయ యూనివర్శిటీ, నిట్ లాంటి విద్యా సంస్థలు ఉన్నప్పటికీ వాటికి నిధులు అభివృద్ధికి తీసుకున్న చర్యలు శూన్యమన్నారు.




## జడ్పిటిసి సింగ్‌లాల్ పార్టీని వీడటం వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదు

**-ఆరూరిని కలిసి మద్దుతు ప్రకటించిన ఎస్టీ ప్రజాప్రతినిధులు**



పర్వతగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త

పర్వతగిరి సింగ్‌లాల్ పార్టీ మారడం వల్ల బిఆర్ఎస్ పార్టీకిగాని ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కి గాని ఎలాంటి నష్టం లేదని పర్వతగిరి మండల ఎస్టీ గ్రామపంచాయతీల ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. బుదవారం హన్మకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో పర్వతగిరి మండల ఎస్టీ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు నాయకులు ఆరూరి రమేష్‌ని కలిసి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. సింగిలాల్ పార్టీని వీడటం వల్ల నష్టం కంటే లాభమే ఎక్కువ అని అన్నారు. ఆరూరి రమేష్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పర్వతగిరి మండల ఎస్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లునావత్ కమల పంతులు, వెంకన్న నాయక్, జితేందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ యాకాంతం, జిల్లా నాయకుడు యుగేందర్‌రావు, ఎస్టీ గ్రామపంచాయతీల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్‌ల ఉపసంహరణ

**-పశ్చిమ నుండి జంగా రాఘవ రెడ్డి ఉపసంహరణ**

**-పశ్చిమలో 5,పరకాలలో 8 మంది విత్ డ్రా**




ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

జిల్లాలో నామినేషన్‌ల ఉ^సంహరణ ముగిసింది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ వివరాలు రిటర్నింగ్ అధికారి ఎల్.రమేష్ తెలిపారు. వరంగల్ పశ్చిమలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి జంగా రాఘవరెడ్డి నామినేషన్ ఉపసంహరించుకున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 6గురు నామినేషన్లు బుధవారం ఉపసంహరించుకు న్నారు. పోటీలో 15 మంది అభ్యర్థులు మిగిలారు. పరకాలలో నామినేషన్ విత్ డ్రాలు ఉపసంహరించుకున్న వారిలో 8 మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. దీంతో బరిలో 28 మంది అభ్యర్థులు మిగిలారు.

## ములుగులో ఐదుగురు నామినేషన్‌లు విత్ డ్రా



ములుగు, నవంబర్ 15, ప్రభాతవార్త :

ములుగు అసెంబ్లీ (109) ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామి నేషన్ వేసిన వ్యక్తుల్లో ఐదుగురు వ్యక్తులు బుధవారం నామినేషన్‌ల ఉపసంహరణ చివరి రోజున ఉపసంహరించుకున్నారు. ఉప సంహరణ చేసిన వారిలో పోరిక పోమా నాయక్, అంగోతు తారక్, బడే విద్యా సాగర్, భూక్య అమర్ సింగ్, మడే పూర్ణిమ లు ఉన్నారు.

## మహిళా సంక్షేమం బిజెపితోనే సాధ్యం

**- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

పరకాల, నవంబర్ 15, ప్రభాతవార్త



టిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత లేదని బిజెపి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తెలిపారు. బుదవారం పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 50మంది మహిళా నాయకురాళ్లు మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీతో మహిళలకు ఎంటువంటి మేలు జరగలేదని మహిళలకు సంక్షేమం, అభివృద్ధి పథకాలు బిజెపితోనే సాధ్యమని మహిళా శక్తిని గుర్తించి ప్రధాని నరేంద్రమోడి 33 శాతం రిజర్వేషన్ కల్పించి మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారని మహిళా శక్తికి నిరూపించుకునే సమయం ఆసన్నమైందని ఈ సారి పరకాల ప్రాంత ప్రజలు బిజెపిని గెలిపించాలని పిలుపునిచ్చారు. నరేంద్రమోడి మూడోసారి ప్రధానమంత్రిగా చూడాలని మహిళలు బలంగా కోరుకుంటున్నట్లు, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాలను నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూడా సమస్యలను పట్టించుకోవడం లేదని దుర్మార్గమైన పాలన నడిపిస్తున్నారని పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు అతలాకుతలం అయ్యాయని, పరకాల ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఈ చేరికలు అందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, సంఘం పురుషోత్తం, వెళిశెట్టి శారద తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థి ఎవరైనా కార్యకర్తలు వారే..

**-ప్రచారాలకు తరలివస్తున్న యువకులు,మహిళలు**

**-అన్ని పార్టీల ప్రచారాల్లో వారే...**

**-ఓటరు నాడి తెలియక తలలు పట్టుకుంటున్న నాయకులు**

(పరకాల- ప్రభాతవార్త)

బిఆర్ఎస్, బీజెపీ, కాంగ్రెస్ ఏ పార్టీ అయినా సరే ర్యాలీ నిర్వహించినా.. ప్రచారం చేసిన అధిక సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు, కుల సంఘాల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు హాజరై ఆ ర్యాలీలను విజయవంతం చేస్తున్నారు. అయితే ఏ పార్టీ, అభ్యర్థి ఎవరు అన్న ప్రశ్న లేకుండా అన్ని పార్టీల ప్రచార కార్యక్రమాల్లో వీరే పాల్గొంటుండడంతో ఓటరు నాడి అర్థం కాక రాజకీయ పార్టీల నాయకులు తలలు పట్టుకుంటున్నారు. పార్టీ ఏదైనా ఆయా పార్టీల నాయకులు ఇస్తున్న డబ్బుల కోసం మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ప్రదాన పార్టీల అభ్యర్థులు సైతం తమ బల నిరూపణ చేసుకోవడం కోసం ప్రచార కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో మహిళలు యువజన సంఘాల సభ్యులను తరలిసున్నారు. రాజకీయ పార్టీ ఏది, తమకు సేవ చేస్తున్న నాయకుడా, కాదా అనే అంశాలను పట్టించుకోకుండా కేవలం వారిచ్చే డబ్బుల కోసం వీరు తరలిరావడం అన్ని రాజకీయ పార్టీల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రచార కార్యక్రమాలకు హాజరయ్యే మహిళలకు రోజుకు రూ.200 నుంచి కూ.300 వరకు చెల్లిస్తున్నట్లు డబ్బులు పంపిణీ చేస్తున్న నాయకులే బహిరంగంగా సమాచారం ఇస్తున్నారు. ఇక మోటర్ సైకిల్ ర్యాలీల్లో పాల్గొనడానికి వస్తున్న యువతకు ఒక్కో మోటర్ సైకిల్‌కు 500 రూపాయలు, కారుకు 1500 రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. మహిళలు, యువకులు, కుల సంఘాల సభ్యులు ఎవరికి ఓటు వేయాలో ఇప్పటికే నిర్ణయించుకున్నారో లేదో అర్థం కాని పరిస్థితుల్లో పెద్ద ఎత్తున జన సమీకరణతో ప్రత్యర్థులకు దడ పుట్టించాలని తద్వారా తాము గెలుస్తున్నామన్న టాక్‌ను సృష్టించాలని వివిధ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు పోటిపడి మరీ ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అన్ని పార్టీల ప్రచారానికి వారే రావడాన్ని గుర్తించిన స్థానిక ప్రజలు ప్రత్యేకంగా ఈ వ్యవహారంపై చర్చించుకుంటున్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, తమ పార్టీ మేనిఫెస్టోలతో పాటు భవిష్యత్తులో నియోజకవర్గ అబివృద్ధిని చేయాలనుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరిస్తే సరిపోయే దానికి ఇలా పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ర్యాలీల ద్వారా ప్రచారం నిర్వహించడం వల్ల అభాసుపాలు కావడం తప్ప ఒరిగేదేమీ లేదని ప్రజలు, ఓటర్లు చర్చించుకుంటున్నారు.

# ముదిరాజులను బీసీ ఏ లో కలపొద్దు

**-బీసీఎ పరిరక్షణ హక్కుల కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ భయ్యా సాంబమూర్తి**

**నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**

ముదిరాజులను బీసీ ఏ లో కలపొద్దని బీసీఎ పరిరక్షణ హక్కుల కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ భయ్యా సాంబమూర్తి అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని గంగపుత్ర సంఘం భవనంలో అధ్యక్షులు గుంటి సంజీవ ఆధ్వర్యంలో జరిగిన బిసి ఏ కులాల హక్కుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ భయ్యా సాంబమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిసిఎలో ఉన్న కులాలు కులవృత్తులపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తూ విద్య, వైద్య, ఉద్యోగ పరంగా వెనుకబడి ఉన్నారని, ఇప్పటికి విద్య లేకుండా బీసీఎలోని కులాలు నిరక్షరాస్యులుగా కొనసాగతున్నాం ̆న్నారు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉన్న బీసీ డికి సంబంధించిన ముదిరాజులను బీసీ ఏలో శాస్త్రీయ పద్ధతికి విరుద్ధంగా బీసీఏలో కలుపుతామని కామారెడ్డి సభలో కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి అనడం ఆయనకు బీసీ కులాలపై ఉన్న వివక్షతను తెలియజేస్తుందన్నారు. శాస్త్రీయ కోణంలో, శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేసిన తర్వాత తీసుకునే నిర్ణయాన్ని రాజకీయంగా ఓటు కోసం కులాల మధ్య చిచ్చు పెట్టడం ఆయనకే చెల్లింద ̆న్నారు. బీసీ డి ఓటు బ్యాంకు కోసం ప్రయత్నించి బీసీఏలో ఉన్న 66 కులాల ఓటు బ్యాంకును దూరం చేసుకుంటారా అని ప్రశ్నించారు. బీసీ కులాల మధ్య చిచ్చుపెట్టే రాజకీయ ఎత్తుగడను మర్చిపోకపోతే బీసీఏ ఐక్యవేదిక కులాలు అనిన కలిసి మరో తిరుగుబాటును చేస్తామని అన్నారు. మా హక్కుల కోసం పోరాడడంలో వెనక్కి తగ్గే ప్రసక్తే



లేదన్నారు. వెనకబడిన కులాలను చిన్న చూపు చూసి బీసీల మధ్య చిచ్చు పెట్ట వద్దని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ నుండి ముదిరాజులను బీసీ ఏలో కలుపుతామన్ని మాలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో బీసీఏలో ఉన్న సాకలి, మంగలి, బెస్త, మిగలా సంచారజాతి కులాలు అన్ని ఏకమై కాంగ్రెస్ నేతల ఇంటి ముందు ధర్నా చేయడమే నఆకుండా వారి ఇండ్లలో పని చేస్తున్న సాకలి, మంగలి కులస్తులు పనిని బహిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో గంగపుత్ర విద్యావంతుల వేదిక అధ్యక్షులు జీజుల సాగర్ తుంగతుర్తి రమేష్, డోలి స్వామి, మేదరబోయిన శ్రీనివాస్, రాం కిసోర్, డోలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**చెన్నారావుపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**



ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కన్జ్యూమర్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఠాకూర్ రథన్‌సింగ్ అన్నారు. మండలంలోని స్థానిక జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చైతన్య కరపత్రాలను బుధ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందన్నారు. అలాంటి ఓటును వెళకట్టకూడదన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగిం చినప్పుడే స్వచ్ఛమైన పాలన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గిరగాని సుదర్శన్‌గౌడ్, మహిళా ఉపాధ్య క్షురాలు మైస వసంత, హను మకొండ, వరంగల్ జిల్లా కార్య దర్శులు సర్వేషం, ఈగ సత్య నారాయణ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లు ఐక్యం కావాలి



**-ముదిరాజ్‌లు చేయి చేయి కలపాలి**

**దుగ్గొండి, నవంబర్ 15, ప్రభాతవార్త**

ముదిరాజ్‌లు చేయి చేయి కలిసి ఐక్యం కావాలని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో గురువారం ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు చేయి చేయి కలిపి నిరంతరం పాటుపడాలన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ముదిరాజ్‌లను అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ముదిరాజ్‌లను ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పెల్ల రమేష్, గ్రామ ఉపసర్పంచ్ నేదునూరి రాజేందర్, వార్డు మెంబర్ ఎద్దు కృష్ణంరాజు, సంఘం డైరెక్టర్ చొప్పరి అశోక్, చొప్పరి స్వామి, తాడబోయిన రాజయ్య, చొప్పరి రవి, తాడబోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేపు నర్సంపేటకు రానున్న రాహూల్‌గాంధీ



**నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**

శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసిసి అగ్రనేత రాహూల్ గాంధీ ఎన్నికల ట్రూషెడ్యూల్ కరారు కావడంతో రేపు నర్సంపేటకు రానున్నారు. ఇందుకోసం ఏఐసిసి సభ్యులు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. మహేశ్వరం శివారు సెంట్‌మేరిస్ స్కూల్ ఎదురుగా ప్రధాన రహదారి ప్రక్కన ఎలిప్యాడ్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి పట్టణంలో రోడ్ షో నిర్వహించిన తర్వాత కార్నర్‌మీటింగ్‌లో మాట్లాడనున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు ఆ పార్టీ నాయకులు పెండెం రామానంద్, రవీందర్‌రావులతో పాటు డీసీపీ రవీందర్, స్థానిక ఏసిపి తిరుమల్, సిఐ రవికుమార్‌లు ఉన్నారు.

## మూడు నామినేషన్ల ఉపసంహరణ

**నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**

శాసన సభ ఎన్నికల ప్రక్రియకు నామినేషన్ల ఉపసంహరణ గడువు బుదవారం కాగా ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. వీరిలో ఇండిపెండెంట్ అభ్యర్థులైన ముస్కేఅమర్ నూనె అనిల్‌కుమార్, గడ్డం అంజనేయులు తమ నామినేషన్లను ఉపసంహరి ంచుకున్నారు. నామినేషన్ల పరిశీలన అనంతరం 19మంది భరిలో నిలువగా వీరిలో ముగ్గురు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో 16మంది బరిలో ఉంటున్నారు.



# నర్సంపేట వార్త

## ప్రతి ఓటరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**

ప్రతి ఓటరు తప్పని సరిగా తమ ఓటు హక్కు ను వినియోగి ంచుకోవాలని రాష్ట్ర కన్స్యూమర్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఠాకూర్ రతన్ సింగ్ అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర కన్స్యూమర్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఓటింగ్ శాతాన్ని పెంచే చైతన్య కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఠాకూర్ రతన్ సింగ్ మట్లాడుతూ ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీల నాయకుల ప్రలోభలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. మంచి సేవా భావం కలిగిన నీతి నిజాయితీ నాయకుని ఎన్నుకొని మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. రాష్ట్ర కన్స్యూమర్ ఫోరమ్ కార్యదర్శి గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ అందరూ స్వేచ్ఛగా నిర్భయంగా ఓట్లు వేయండి, వేయించండి. పోలింగ్ శాతాన్ని పెంచండి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యక్షురాలు మైస వసంత, హన్మకొండ జిల్లా కార్యదర్శి సర్వేశం, రాష్ట్ర ఆహా తనిఖీ మెంబర్, స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్, ఐపిసి కో ఆర్డినేటర్ ఏ శ్రీనాథ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఐ.శివ, నాగ శ్రీను, వైస్ ప్రిన్సిపాల్ టి.రమేష్, లెక్చరర్లు, జె.లకన్ సింగ్, ఎం.నరేందర్ మరియు కాలేజీ విద్యార్థిని పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపులో మేము సైతం అంటూ 10వ వార్డు చిన్నారులు

**నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**



పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపులో మేము సైతం అంటూ 10వ వార్డు చిన్నా రులు పాల్గొన్నారు. చిన్నారులను చూసిన కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన వారి నానమ్మకు ఇచ్చే 2016 పింఛన్‌లో ఒక పెన్ను ఇక బుక్‌తో పాటు వారికి ఫ్రుట్స్ ప్యాకెట్ మణి ఇవ్వడంతో కేసీఆర్ తాత వచ్చిన తరువాతే ఇలాంటి ఉపయోగపడే పథకాలు సామాన్యులకు చేరినాయని అందుకే కేసీఆర్‌కి ఓటుతో మద్దతు తెలిపి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి కానుకగా పంపుదామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాడెం ఇందిరా, కొమ్మ స్వరుప, మునిగాల పద్మ, దోనాల కవిత, బండి మంజుల, కుక్కల సమ్మక్క, మెడం సౌందర్య, పోశాల సరతి, దండు నరసమ్మ, ప్రతి కంఠం సంగీత, మానగాని కోమల, కొత్తగట్టు యాదమ్మ, చల్ల మంజుల, కడారి అరుణ, కంకి వరమ్మ, మండల సరోజన, పులచేరు లక్ష్మి, కందిమల్ల వెంకట్ లక్ష్మి, ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, కృష్ణ, శెర్ల శ్రీనివాస్, దోనాల రవి, వల్లాల జనార్ధన్, గ్యార శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

**నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**

గురువారం మధ్యాహ్నం 4గం.ల నుండి 5 గం.వరకు డయల్ యువర్ డీఎం, ప్రోగ్రాం నిర్వర్తిస్తున్నట్లు స్థానిక నర్సంపేట డిపో మేనేజర్ కె.ప్రసూనలక్ష్మి బుధవారం మీడియాకు ఇక ప్రకటనలో తెలిపారు. నర్సంపేట డిపో పరిసర ప్రాంత ప్రజలు, ప్రయాణికుల సలహాలు, సూచనలను 7382926166, 9440289527, 9959226052 ఫోన్ నెంబర్లకు తెలియపరచగలరని ఆమె తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని తరలించాలి

మాడ్గులపల్లి/వేములపల్లి, నవంబర్ 15 (ప్రభాతవార్త):

ఐకెపి సహకార సంఘాల ఆధ్వర్య ంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన ధాన్యాన్ని సత్వరమే కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కాంటాలు వేగవ ంతం చేయాలని జిల్లా పౌర సరఫ రాలశాఖ అధికారి వెంక టేశ్వర్లు అధికారులను ఆదేశి ంచారు. బుధ వారం మాడ్గులపల్లి మండలం భీమ నపల్లి , ఆగా మెతూ ్గరు, మాదు ్గలపల్లి, బొమ్మకల్లు, వేములపల్లి మం డలం సల్కునూరు తదితర గ్రామా లలో ఐకెపి, పిఏసిఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు నిల్వ ఉంచిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు కల్పిస్తున్న గిట్టుబాటు ధర, తదితర విషయాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం దిగుమతి విషయంలో రైస్ మిల్లరు ్ల కొర్రీలు పెట్టకుండా సహకరించాలన్నారు. రైతులు తీసుకవచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కాంటాలు వేసి మిల్లులకు తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో రైతులు



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌక ర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం దిగుమతి విషయంలో మిల్లర్లు అలసత్వం వహిస్తే చట్టపరమైన చ ర్యలు తీసుకుంటామని హె చ్చ రించారు. కాంటా వేసిన ధాన్యాన్ని ఎ ప్పటికప్పుడూ మిల్లర్లకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో డిట ీసిఎస్ జావిద్, ఎపియం నిజామొద్దీన్, సిసి నాగయ్య, సహకార సంఘం అధికారులు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగంపై అవగాహన సదస్సు

మిర్యాలగూడ, నవంబర్ 15 (ప్రభాతవార్త

ప్రస్తుత సాధారణ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఓటుహక్కు వినియోగంపై ఓటర్లను చైతన్యపర్చేందుకు గాను ఈనెల 16న కేంద్ర ప్రభుత్వ ప్రసార సమాచార మంత్రిత్వశాఖ అధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా క్షేత్రప్రచార అధికారి జి.కోటేశ్వర్‌రావు తెలిపారు. పట్టణంలోని స్థానిక మీనా ఇంజనీరింగ్‌కళాశాల ప్రాంగంలో ఈనెల 16న ఉదయం 10:30గంటలకు నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి,ఎస్‌బిఇఇపి నోడల్‌అధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డితో పాటు ఇతర జిల్లా నోడల్ అధికారులు పాల్గొని మొదటిసారి ఓటు వేస్తున్న యువతకు ఎన్నికల మొబైల్‌యాప్ వినియోగం, అవినీతికి తావులేని ఓటుహక్కు వినియోగంపై వారిని చైతన్యపర్చనున్నట్లు తెలిపారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ సమక్షంలో పలువురు చేరిక

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 15 (ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని చర్చిబజార్‌కు చెందిన న్యాయవాది కాశిమళ్ల సుధీర్‌కుమార్ అధ్వ ర్యం లో సుమారు 100మంది యు వకులు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమ క్షంలో పార్టీలో చేరారు. ఈ సం దర్భంగా వారికి సిద్ధార్థ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్‌ఎస్‌లో చేరిన వారిలో జి.అరుణ్‌కుమార్, డి.చరణ్, టి.వినోద్, రమేష్, ప్రశాంత్, ప్రవీణ్, రాము, విజయ్, నాగరాజు, దాసు, వినోద్, నవీన్, రాము, ఫణీలున్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, సంపత్,గోపి, సందీప్, శివ తదితరులు పాల్గొన్నారు.ఈదులగూడెంకు చెందిన బుడిగెజంగాల కులస్తుల 20 కుటుంబాలు బిఆర్‌ఎస్ 4వ వార్డు ఇంచార్జి బొద్దు నందకిశోర్‌యాదవ్ అధ్వర్యంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్‌ఎస్‌లో చేరుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు అలుగుబెల్లి నాగరాజు, చల్లా వెంకన్న, బంటు శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

## రామానుజాచార్యుల సేవలు చిరస్మరణీయం

మిర్యాలగూడ క్రైం,నవంబర్ 15 (ప్రభాతవార్త



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దివంగత ముదుంబై రామానుజాచార్యులు సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. బుధవారం పట్టణంలోని బృందావన్‌గార్డెన్‌లో జరిగిన రామానుజాచార్యుల వరమవదోత్స కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంతో పాటు లయన్స్‌క్లబ్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలతో ఎనలేని సేవలందించిన ఆయన భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. సమాజాభివృద్ధి కొరకు నిరంతరం పరితపించే ఆయన లేనిలోటు తీర్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఎఎంసి వైస్‌చైర్మన్ కూందరు వీరకోటిరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. రామానుజాచార్యులు సేవలు మరవలేనివి: ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థజాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,దివంగత ముదుంబై రామానుచార్యులు చేసిన సేవలు మరువలేనివని ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. పట్టణంలోని లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో బృందావన్‌గార్డెన్‌లో ఏర్పాటు చేసిన రామానుచార్యులు పరమపదోత్సవ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ, అధ్యాపక వృత్తిలో సేవలందించడంతో పాటు సమాజ శ్రేయస్సు కోసం అనునిత్యం పరితపించేవారని, వారు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



పెద్దవూర, నవంబర్ 15 (ప్రభాతవార్త):

నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన కీర్తిశేషులు పాతనబోయిన చంటి ఆత్మహత్య చేసుకుని మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ వైస్ ఎంపిపి యడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, ఇస్రం లింగస్వామి, యాదయ్య, మదు, గాలి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూళ్ళ లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన బుసిరెడ్డి

పెద్దవూర, నవంబర్ 15 (ప్రభాతవార్త):



నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్ద వూర మండలం రావ న్న గూడెంకు చెందిన స్వర్గీయ తూళ్ల లక్ష్మయ్య ఆత్మహత్య చేసుకుని మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబానికి బుసిరెడ్డి ఫౌ ండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పా ండురంగారెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ వైస్ ఎంపిపి యడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, ఇస్రం లింగస్వామి, యాదయ్య, మదు, గాలి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే వారిని నమ్మద్దు



మిర్యాలగూడ, నవంబర్ 15 (ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా గత దశాబ్దకాలంగా పనిచేస్తున్న తనపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రత్యర్థి పార్టీ వారు చేసే మోసపూరిత మాటలకు, ప్రలోభాలకు గురికావద్దని మిర్యాలగూడ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అడవిదేవులపల్లి మండల ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనలోనే చీలికలు తీసుకవచ్చేందుకు ప్రత్యర్థి పార్టీల నాయకులు ప్రయత్నిస్తున్నారని, వారి పట్ల గులాబీశ్రేణులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం వల్ల లబ్దిపొందిన లబ్దిదారులను సమన్వయం చేసుకుంటూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వపథకాలను వివరించి బిఆర్‌ఎస్ విజయానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ధనావత్ బాలాజీనాయక్, జడ్‌పిటిసి కుర్రా సేవ్యా, పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల చిన్నరామయ్య, వైస్‌ఎంపిపి మల్లేశ్వరిగోపినాథ్, సర్పంచులఫోరం అధ్యక్షులు కొత్తమ్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ మండల అధ్యక్షులు సూర్యనాయక్, కుర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గ ఎన్నికల బరిలో 23 మంది అభ్యర్థులు

మిర్యాలగూడ, నవంబర్ 15 (ప్రభాతవార్త

ఈనెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారంతో ముగిసింది. మిర్యాలగూడ నియోజకవర్గంలో వివిధ ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు మొత్తం 23మంది బరిలో ఉన్నట్లు మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బి.చెన్నయ్య పేర్కొన్నారు. ఈనెల 13న నామినేషన్ల స్క్రూటినిల అనంతరం 33మంది అభ్యర్థులు మిగలగా బుధవారం నాటి ఉపసంహరణ గడువు ముగిసే సరికి 10మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 23మంది బరిలో మిగిలారు. ఉపసంహరణ ప్రక్రియను ఆర్వో కార్యాలయంలో సాధారణ పరిశీలకుడు అవినాష్‌చంపావత్(ఐఎఎస్), వ్యయ పరిశీలకుడు, డిఎం నింజే(ఐఆర్‌ఎస్) పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. జూలకంటి రంగారెడ్డి(సిపిఐఎం),న ల్లమోతు భాస్కరావు(బిఆర్‌ఎస్), బత్తుల లక్ష్మారెడ్డి(కాంగ్రెస్) ,సాధినేని శ్రీనివాసరావు(బిజెపి), పి.అశో క్‌రె డ్డి(జ నశంఖారావం), కోల సైదులు (ప్రజావాణి), వస్కుల గోపి(ఎంసిపిఐయు), తరి ఎల్లయ్య(ధ ర్మసమాజ్‌పార్టీ), దేవులపల్లి కార్తీక్ రాజు(నవరంగ్‌కాంగ్రెస్), నందిపాటి జానయ్య(తెలంగాణసకలజనులపార్టీ), పెద్ద అంజయ్య వజ్జగిరి(బ హుజన ముక్తి), బొడ్డువెంకటేశ్వర్లు( ్రారతచై తన్యయువజన), కుక్కదాల మనోజ్‌కుమార్(విద్యార్థులరాజకీయపార్టీ), బంటు రవి(పిరమిడ్‌పార్టీ ఆఫ్‌ఇండియా), ఇండిపెండెంట్‌గా అభ్యర్థులుగా గుండ్రెడి జనార్ధన్‌రెడ్డి, పగడాల ఎల్లయ్య, బారెడ్డి లక్ష్మారెడ్డి, బాలుసాని కృష్ణయ్య, మట్టపల్లి అంకుల్మ, మల్లిడి వెంకటరామారెడ్డి, మహేశ్వరం చిరంజీవి, సయ్యద్ ఫరూక్, సైదాలావూరిలు బరిలో ఉన్నట్లు ప్రకటించారు.

# ప్రతిపక్ష పార్టీలకు ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే..

## -బీజెపి,కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్‌లు గల్లంతవ్వడం ఖాయం
## -గీసుకొండ మండలంలో ఇంటింటి ప్రచారం
## -పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, నవంబర్ 15, (ప్రభాతవార్త)

ప్రతిపక్ష పార్టీలకు ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లేనని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గీసుకొండ మండల పరిధిలోని చంద్రాయిపల్లి, రాంపూర్, మారి యాపురం గీసుకొండ మనుగొండ, గంగదేవ విపల్లి, ఊకల్ హవేలీ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా గ్రామాల్లో ప్రజలు మంగళహారతులు, బతు కమ్మలు, డప్పుచప్పుళ్లతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పుదారిన మీరు బీజెపి పార్టీకి, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రైతులు వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటర్లు పెట్టమని చెప్పినట్లు అవుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకుంటు న్నార న్నారు. రైతులకు కేసిఆర్ 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చారన్నారు. కళ్యాణలక్ష్మి, పథకం



ద్వారా పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉంటూ ఆదుకుంటున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీకి భారీగా ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు.

**రాష్ట్రాన్ని కాపాడుకుందాం....**

సీఎం కేసిఆర్ పాలనలో పరకాల నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చెందిందని స్పష్టం చేశారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోయే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మూడోసారి కేసిఆర్‌ని ముఖ్య మంత్రి చేసి ప్రతిపక్షాల నుండి రాష్ట్రాన్ని కాపాడు కుందామని అన్నారు.

**కాంగ్రెస్‌కు ఓటేస్తే కన్నీళ్లే....**

కాంగ్రెస్ పాలనలో కొత్త పింఛన్ రావాలంటే... అప్పటికే పింఛన్ వస్తున్న వారు చనిపోతేనే వచ్చే అవకాశం ఉండేదని దర్మారెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పింఛన్‌ను క్రమంగా పెంచమని..ఈ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంగా రూ.5016కు పెంచుతామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు ఉంటే వార్త.. నేడు బిఆర్ఎస్ పాలనలో కరెంటు పోతే వార్త... నాడు రైతు ఆత్మహత్యలు... నేడు రైతు బందులు... ఇవన్ని ప్రజలు గమనించాలన్నారు. ఆలోచించాలి. అధికార దాహంతో ప్రజలను మోసం చేయాలని, కాంగ్రెస్, బిజెపి పార్టీలు చూస్తున్నాయన్నారు. ప్రలోభాలకు గురి చేయాలని చూస్తున్నాయి. నేడు నేను చేసిన అభివృద్ధి మీ ఇంటిముందు, కంటి ముందు మరింత అభివృద్ధి చేసి యువత భవిష్యత్తుకు బాటలు వేస్తానని అన్నారు. నేడు పరకాలలో భరిలో ఉన్న ప్రతిపక్ష నాయకులకు ప్రజల కష్ట నష్టాలు తెలిసిన వారు కాదు. ఎన్నికల్లో ఓడిపోయాక వారి అడ్రస్



ఉండదన్నారు. పక్క నియోజకవర్గ వాళ్లు తరిమికొడితే ఇక్కడి వచ్చారు. వారు మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దికి జననీరాజనాలు

## -బతుకమ్మలు కోలాటాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

నర్సంపేట, నవంబర్ 15, (ప్రభాతవార్త)

శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి బుధవారం నర్సంపేటలోని పలు గ్రామాల



ప్రజలు నీరాజనాలు పలికారు. కార్యక్రమంలో భాగంగా నాగుర్లపల్లి, మాదన్నపేట, బోజ్యు నాయక్ తండా, బాంజిపేట, చంద్రయ్యపల్లి, దాసరపల్లి, కమ్మపల్లి తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు కోలాటాలు, బతుకమ్మలతో పెద్దికి స్వాగతం పలికారు. ఎంతో ఉత్సాహంగా మహిళలు కార్యకర్తలు నృత్యాలు చేస్తూ పెద్దన్నకు జేజేలు పలికారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా తాను పనిచేశానని వ్యవసాయ కుటుంబంలో పుట్టిన నేను ఈ ప్రాంతంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలనే తపనతో గోదారి జలాలను పాఖాలకు రప్పించి రైతుల కాళ్ల కడిగానన్నారు. ఒకప్పుడు రబిలో ఎడారిగా కనిపించే నర్సంపేట పంట పొలాలు నేడు పచ్చని పైర్లతో కళకళలాడు తున్నా యన్నారు. పాఖాల, రంగాయచెరువు, మాదన్నపేట చెరువుల క్రింద రెండో పంటగా వరిసాగును చూస్తుంటే మనసు పులకరించి పోతుంద న్నారు. మాదన్నపేట చెరువును మినిట్యాంక్ బండ్‌గా నిధులు తీసుకొస్తే నా ప్రత్యర్థి టెండర్ దక్కించుకొని కేవలం మట్టి పనులు మాత్రమే చేసి పని పూర్తి చేయకుండా పోయాడ న్నారు. అంతేగాకుండా విద్య, వైద్య పరంగా రవాణాపరంగా ఎంతో అభివృద్ధి చేయించా న్నారు. ముఖ్యంగా నర్సంపేట మండలం లోని తండాలలో అసైన్డ్ భూములకు పట్టాలు ఇప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించు కొని సర్వే చేయిస్తామని అన్నారు. నర్సంపేట నుంచి చంద్రయ్యపల్లి మీదుగా నల్లబెల్లికి రోడ్డు నిర్మాణం కోసం రూపాయలు 42 కోట్లు మంజూరి చేయించానన్నారు. నియోజక వర్గానికి ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని తాను గెలిస్తేనే పనులన్ని పూర్తయ్యే పరిస్థితి ఉన్నందున మరోకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. అధికారం చేపట్టిన ఐదేళ్లలో ప్రతి గ్రామంలో పార్టీలక తీతంగా అభివృద్ధి చేశా న్నారు. పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, దళితబంధు, బీసీ బందులను రాజకీయాలకు అతీతంగా అమలు చేసి నా చిత్తశుద్ధిని చాటుకున్నానన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎలాంటి పక్షపాతం లేకుండా అభివృద్ధికి పాటు పడ్డా న్నారు. కరోనా కష్టకాలంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా భావించి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తనకు కరోనా పాజిటివ్ ఉన్నప్పటికి



ప్రజలకు పండ్లు ఫలాలతో పాటు వైద్య సేవలు అందించేందుకు కృషి చేశానన్నారు. ఎంతో మంది నిరుద్యోగులకు స్కిల్‌డెవలప్మెంట్ కోసం శిక్షణ ఇప్పించానన్నారు. ఈ ప్రాంత ప్రజలు బాగుండాలనే లక్ష్యంతో తాను ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఒప్పించి మెప్పించి అన్ని రంగాలలో అనుకున్న మేరకు నిధులు మంజూరి చేయించి అభివృద్ధికి పాటు పడ్డాన న్నారు.అభివృద్ధి కోసం తెచ్చిన కోట్ల నిధుల పనుల్లో కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని కొన్ని ప్రగతిలో ఉన్నాయని మరోక సారి తనకు అవకాశాన్ని ఇస్తే నర్సంపేట నియోజక వర్గాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు. నా గెలుపు కోసం అన్ని వర్గాల ప్రజల ఆలోచన చేయాలని కోరారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఎర్రబెల్లికి మద్దతు తెలిపిన వడ్డెర కాలనీ యువకులు

రాయపర్తి, నవంబర్ 15, (ప్రభాతవార్త)

మండలంలోని కొలనుపల్లి గ్రామంలో వడ్డెరకాలనికి చెందిన యువకులు బుధవారం పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ



మంత్రి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి పూర్తి మద్దతు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఎర్రబెల్లి భారీ మెజార్టీతో గెలిచే విధంగా కృషి చేస్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎం.రంగాచారి, అలకుంట స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగల నర్సయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నడికూడ సబ్‌పోస్టాఫీస్ ఆకస్మిక తనిఖీ చేసిన పరకాల ఏ.ఎస్.పి

నడికూడ,(ప్రభాతవార్త):



నడికూడ సబ్ పోస్టాఫీసును పరకాల ఏ.ఎస్.పి జె అనంతరామ్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఇందులో భాగంగా పోస్టాఫీసులో వచ్చే ఉత్తరాలు,ఉపాధి హామీ డబ్బులు.ఆసరా పింఛన్లు,ఫిక్స్‌డ్ డిపాజిట్స్,చిన్న మొత్తాల పొదుపు సంస్థ డబ్బులు,ప్రజలకు అందుతున్న అన్ని రకాల పోస్టాఫీసు స్కీమ్‌పై పరిశీలన చేశారు.ఆసరా పెన్షన్‌దారుకు చిల్లర డబ్బులతో సహ ఇవ్వాలని ఉద్యోగులకు తెలిపారు.నడికూడలో సమావేశం ఏర్పాటు చేసి రూ.399తో 10 లక్షల టాటా ఇన్సూరెన్స్ స్కీమ్,రూ.396తో బజాజ్ ఇన్సూరెన్స్ స్కీమ్‌లను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పోస్టాఫీసు సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు.లబ్దిదారులకు అందించే పోస్టాఫీసు సర్వీసులో ఉద్యోగాలు ఎలాంటి తప్పిదాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అసెంబ్లీ నియోజకవర్గాల్లో 5మోడల్, 5మహిళా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

మహబూబాబాద్, నవంబర్15, (ప్రభాతవార్త)

జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో 5మోడల్ పోలింగ్ కేంద్రాలు, 5మహిళా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినందున అందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సాధారణ పోలింగ్ కేంద్రాల వసతుల కల్పన కంటే మిన్నగా మోడల్, మహిళ పోలింగ్ కేంద్రాలను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మిషన్ భగీరథ రన్నింగ్ నీరు ఉండి తీరాలన్నారు. ఎన్ఆర్, ఈజిఎస్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, మన ఊరు.. మనబడి క్రింద కాంపౌండ్ వాల్ నిర్మాణాలు, గ్రామ పంచాయతీ నిధులతో ర్యాంప్స్, లైట్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. బిఎల్ఓలచే పోలింగ్ కేంద్రంలో సిసి కెమెరాలు, త్రివిన్ ఫ్లగ్ వంటివి పోలింగ్‌కేంద్రాల్లో అవుట్‌ప్యాపును రూపొందించాలన్నారు. ఈ నెల 23నుండి 25వ తేదీలోపు జిల్లా కేంద్రం నుండి పంపిస్తామని 28తేదీ లోగా పోలింగ్ కేంద్రాల లోకేషన్‌కు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జెడ్పిసిఈవో రమాదేవి, ఇంజనీరింగ్ అధికారులు తానేశ్వర్, సురేష్, హేమలత, అరుణ్‌కుమార్, ఎంపిడివోలు పాల్గొన్నారు.

# ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

మరిపెడ, నవంబర్15, (ప్రభాతవార్త)



త్వరలో జరుగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలను అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు ఈరా సింగల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎన్నికల కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి నర్సింహరావు ఆధ్వర్యంలో సాధారణ ఎన్నికల్లో అధికారులు పాటించాల్సిన నియమనిబంధనలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులకు ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు సహకరించాలన్నారు. ఎన్నికల నియమనిబంధనలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలన్నారు. నిబంధనలను ఎవరు ఉల్లంఘించినా శిక్షార్హులవుతారన్నారు. ఎన్నికల నిబంధనలకు లోబడి తమ కార్యకలాపాలను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు బాబురాయ, అసిస్టెంట్ ఎన్నికల అధికారి సైదులు, ఎన్నికల్లో పోటీచేసే 14మంది అభ్యర్థులు, అధికారులు పాల్గొన్నారు.

# తాయిలాలకు తలోగ్గి మీ తలరాతను మార్చుకోవద్దు

**- ప్రస్తుత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

సంగెం, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న 6గ్యారంటీలు ఇస్తున్న తాయిలాలకు తలోగ్గి మీ తలరాతను మార్చుకోవద్దని పరకాల నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. గీసుకొండ మండల పరిధిలోని చంద్రయ్య పల్లె, రాంపూర్, మనుగొండ, గంగాదేవిపల్లి, కోనాయమాకుల, మార్యపూరం, గీసుకొండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మారెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఈ





సందర్భంగా మహిళ గ్రూప్ సంఘాలు ఆయన వెంట మంగళహారుతులతో నీరాజనం పట్టారు. అనంతరం గ్రామా కూడలి సమూహంలో ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీల తాయిలలకు నమ్మి వారికి ఓటు వేస్తే ఇక మీ తలరాతను మార్చుకున్నట్టేనని కాంగ్రెస్ పార్టీ వలలో పడి కష్టలను కొని తెచ్చుకొవద్దని గత ఉమ్మడి రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఎంత నరకం చూసారో మీరు ఒకసారి కేసిఆర్ పాలనకు నాటి కాంగ్రెస్ పాలనకు మీరు బేరిజు వేసుకోవాలని ఓటర్స్ కు చెప్పారు. నాడు కాంగ్రెస్ పాలనలో కొంత ఫించన్ రావాలంటే అంతకుముందే ఫించన్ పొందుతున్న లబ్ధిదారుడు చనిపోతేనే ఫించన్ వచ్చే అవకాశం ఉండేదని నేడు కేసిఆర్ ప్రభుత్వంలో 57సం॥లకే ఫించన్ ఇస్తున్నారని ఇసారి మళ్లీ అధికారంలోకి రాగానే క్రమంగా 5016 ఫించన్ పెంచుతామని దళిత బంధు ప్రతి కుటుంబానికి డిసెంబర్ నెల చివరిలోపే మిగతా వారికి ఇస్తామని హామీ ఇచ్చారు తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాలు ఎలా అమలు జరిగాయే మీకు తెలుసునని అది గమనించాలని అన్నారు. అధికార దాహంతో ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ బిజెపి పార్టీలు పన్నాగం పన్నాయని వారు ప్రలోభాలకు మోసపోయి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని కుంటుపడనీయద్దని కేసిఆర్ చేసిన అభివృద్ధి పనులు మీ ఇంటి ముందు మీ కంటికి కనిపిస్తున్నాయని అన్నం పెట్టిన వారికి బంధం వేయకుండా పనిచేసే వారికి మళ్లీ పట్టం కట్టండంటూ రోడ్ షో పాల్గొన్న మహిళ జనానికి ఆయన కళ్లలో నీరు నేమరు కుంటూ నన్ను మళ్లీ గెలిపిస్తే నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని యువతకు మంచి భవిష్యత్తు చూపిస్తానని వేడుకున్నారు. ఈ కార్యక్ర మంలో మండల జెడ్పిటిసి పోలీస్ ధర్మా రావు, గీసుకొండ మండల నాయకులు రణం భరత్, వీరగోని రాజ్‌కుమార్, కోనాయి మాకుల గ్రామ సర్పంచులు దోని రాధ చిన్న, ఇతర గ్రామాల సర్పంచులు నమీండ్ల రామరాజు, అల్లం బాలకిషర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పం చులు, ఎంపిటీసీలు, ఎంపీపీలు, మహిళలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## గ్రామాల్లో గులాబి సైన్యం

**చల్లా గెలుపు కోసం నాయకుల ఇంటింటి ప్రచారాలు**

నడికూడ,ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పరకాల అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం నడికూడ మండలంలోని గ్రామాల్లో గులాబీ సైన్యం బయలుదేరింది.చల్లా ధర్మారెడ్డిని భారీ మెజారీటితో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతి నిదులు, కార్యకర్తలు ప్రచారాలు నిర్వహిస్తున్నారు.నడికూడ మండలంలోని గ్రామాల్లో తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి పనులపై ఓటర్లకు వివరిస్తూ పరకాల బీఆర్ఎస్ అభ్యర్తి చల్లా ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.చల్లా గెలునే లక్ష్యంగా మహిళలు కూడా ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెట్టి చల్లా ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజి తరువాయి**

అధికారిణి ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వివిధ నోడల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సవిన్ బన్సల్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని త్రాగునీరు, టాయిలెట్, వెలుతురు, కరంటు సౌకర్యం, దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంపులు చేయాలని ఆయన పేర్కొ న్నారు. నూతన ఓటర్లకు ఓటు వేసే ప్రక్రియ సులభంగా అర్థమయ్యే విధంగా ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు, ఈవీఎం వినియోగంపై ప్రచారం చేయాలన్నారు. ఎన్నికలలో విద్వేష ప్రసంగాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లం ఘన, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, ఇతర ఉల్లంఘనలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫోన్‌లో ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుని ఫోన్ నెంబర్ గోప్యంగా ఉంటాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.



అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు, నిర్దేంచిన రేట్ చార్ట్ ప్రకారం నమోదు చేయడం జరుగుతుందని, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సైతం అభ్యర్థుల ఖాతాలో నమోదు అవు తాయని పేర్కొన్నారు. సామాజిక మాధ్య మాల్లో ప్రచారం చేసే వీడియో, ఆడియోలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఏమైనా ఫిర్యాదు లు ఉంటే 8500275774, ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్ 8500275692, పోలీస్ పర్యవేక్షకులు అంజన్ చక్రవర్తి 8712670126 మొబైల్ నెంబర్‌లకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఓఎస్‌డి అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ సదానందం, జిల్లా అధికారులు, ఎన్నిల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఎన్నికల బరిలో 53మంది అభ్యర్థులు

**మొదటి పేజి తరువాయి**

జరిగిన నామినేషన్ల తిరస్కరణలో మొత్తం 27మంది అభ్యర్థులు తిరస్కరణకు గురి కాగా, 72మంది అభ్యర్థులు అర్హత కలిగి ఉండగా, బుధవారం జరిగిన నామినేషన్ల ఉపసంహారణ గడువులో మొత్తం 19మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా 53మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారులు తెలియచేశారు. బుధవారం జరిగిన నియోజకవర్గాల వారిగా నామినేషన్ల ఉపసంహరణ వివరాలు ఇలా ఉన్నాయి.. జిల్లాలోని మూడునియోజకవర్గాలలో భాగంగా జనగామ నియోజకవర్గానికి మొత్తం నామినేషన్ అభ్యర్థులు 32మంది నామినేషన్లు దాఖలు చేయగా స్ర్కూటినీలో భాగంగా 5నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 27మంది అర్హత కలిగి ఉండగా నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా బానోతు భాస్కర్, బొమ్మకంటి రమేష్, లాల్‌సాహెబ్ మహమ్మద్, అంకిళ్ల శంకర్, సీసా శ్రీధర్, చెవిటి అర్జున్, నిర్మల సత్య నారాయణ, ఎర్రి మహిపాల్‌రెడ్డి లు వారి నామినేషన్లను ఉప సంహ రించుకోగా 19మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అదేవిధంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి మొత్తం నామినేషన్ అభ్య ర్థులు 28మంది నామినేషన్లు దాఖలు చేయగా తిరస్కరణలో 5గురిని తొల గించగా మిగతా 23మంది అర్హత కలిగిన అభ్యర్థులుగా గుర్తించగా, నామినేషన్ల ఉపసంహరణలో ముంద్రాతి మౌనిక, ఎడ్ల వినయ్‌కుమార్, జిలకర విజయరాజ్, మారపాక రమేష్ వారి నామినేషన్లను ఉపసంహరించుకోగా 19మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి మొత్తం 39మంది నామినేషన్లు దాఖలు చేయగా అందులో 17మంది అభ్యర్థులను స్ర్కూటినీలో తొలగించగా అర్హత కలిగిన అభ్యర్థులుగా 22 మందిని గుర్తించగా నామినేషన్ల ఉప సంహరణలో భాగంగా ఏడుగురు అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకోగా 15మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు.

# అచ్చుతప్పులను గుర్తించి తక్షణమే సవరణ చేయాలి

**మొదటి పేజి తరువాయి**

ఇంటి పేరుతో సహ తప్పులు లేకుండా చూడాలన్నారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలలో ఉన్న పేరు, ఫోటోగ్రఫీలను అఫిడవిట్ చేసిన పత్రాలను పరిశీలించి రెండింటిలో ఏమైనా తప్పులు కనపడితే అభ్యర్థులను ఫోన్ చేసి సంక్షప్త సమాచారం తెలుసు కోవాలపి సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గం గాను మొత్తం 26 నామినేషన్ పత్రాలను దాఖలు చేయడా స్రూటనింగ్‌లో ఒక అభ్యర్థి పోగా నామినేషన్ విరమణ కార్యక్రమంలో ఇద్దరు అభ్యర్థులు విత్‌డ్రాలు చేసుకోగా మొత్తం 23మంది





అభ్యర్థులు పోటీలో ఉన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఎన్నికల రిటర్ని ంగ్ అధికారిణీ కె.రమాదేవి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని భూపతిపేట వద్ద నిర్వహిస్తున్న ఎస్ఎస్‌టి చెక్‌పోస్టు వద్ద



మానుకోట డిఎస్‌పి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో ఆ మార్గంలో వెళుతున్న ఎమ్మెల్సీ తాత మధు వాహనాన్ని కూడా చెక్‌పోస్టు వద్ద నిలిపి క్షుణ్ణంగా తనిఖీ చేసారు. వాహనాల తనిఖీలో డిఎస్పీతో పాటు గూడూరు సిఐ ఫణిధర్ కూడా పాల్గొన్నట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు.




# ముగిసిన జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలు

*జనగామ టౌన్, నవంబరు 15 (ప్రభాతవార్త) :* జిల్లా విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలు బుధవారం విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కళా ఉత్సవ్ కన్వీనర్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము తెలిపారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని డీఈవో రాము జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాత్మా హెల్పింగ్ సొసైటీ అధ్యక్షులు గంటా రవీందర్ పాల్గొన్నారు. అనంతరం డీఈవో కె.రాము మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న వివిధ కళానైపుణ్యాలను గుర్తించి, ప్రోత్సహించి వారి ప్రతిభను మెరుగుపరచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. చదువుతోపాటు విద్యార్థులు వివిధ కళల్లో నైపుణ్యం సాధించాలని, వాటిని కూడా వృత్తిగా స్వీకరించి పైకి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కళా ఉత్సవ్ సహాయ కన్వీనర్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతోమంది కళా నిష్ణాతులు ప్రముఖ వ్యక్తులయ్యారని గుర్తుచేశారు. అన్నిరంగాల్లో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధించాలని వారికి ఉద్బోధించారు.




జిల్లాస్థాయిలో వివిధ విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచి 16మంది విద్యార్థులు నేడు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్‌పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మండలస్థాయికళా ఉత్సవ్‌లో వివిధ కళారీతులలో ప్రథమస్థానంలో నిలిచిన 120మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనగా మొత్తం పది కళావిభాగాల్లో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అనంతరం విజేతలను జిల్లా విద్యాశాఖ అధికారి రాము అభినందించి ప్రశంసాపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా జిల్లాప్లానింగ్ సెక్టోరల్ అధికారి తోటరాజు, జీసీడీవో గౌసియాబేగం, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, శ్రీనివాస్‌రావు, రమేష్‌బాబు, ఉపాధ్యాయులు హశ్మతుల్లా, వసంత, సత్య, కల్పన, రామ్మూర్తి, జయపాల్‌రెడ్డి, నవీన్, అనిల్, వెంకటేశ్వర్లు, కొండ శ్రీనివాస్ వ్యవహరించగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు గోర్‌సింగ్, మనోజ్, కిరణ్, అశోక్, సంగీత, మాధురి పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, నవంబరు 15 (ప్రభాతవార్త) :*



మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన యాట నరసమ్మ ప్రమీల నరసయ్య కుమార్తె వివాహానికి కోడూరు శివకుమార్ బుధవారం హాజరయ్యారు. ఈసందర్భంగా వధూవరులను ఆశీర్వదించి వారికి రూ.5,116లను ఆర్థికసాయంగా అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకోవడంలో తనవంతుగా ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్‌సంఘం నాయకులు యాట రామచంద్రయ్య, కుర్రాం కనకయ్య, వసుల శ్రీనివాస్, పరుశరాములు, కుర్రాం రాములు, యాట సత్తయ్య, గడ్డల నర్సయ్య, కులసంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాలికలను ఆశీర్వదించిన ఉషాదయాకర్‌రావు

*పాలకుర్తి, నవంబరు 15 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన ప్రైమరీ స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ గుండెసోమయ్య స్వగృహంలో జరిగిన ఓ శుభకార్యానికి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన శుభకార్యంలో బాలికలను ఆశీర్వదించారు. వీరమనేని యాకాంతరావు, మండలరైతు కోఆర్డినేటర్, స్థానిక సర్పంచ్ కదుదుల కరుణాకర్‌రెడ్డి, పాలకుర్తి పట్టణ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి మృతి

*బచ్చన్నపేట, నవంబరు 15 (ప్రభాతవార్త) :*



ఉరివేసుకుని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని నారాయణ పురంలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. గోపాల్‌నగర్‌కుచెందిన వద్ది దుర్గేశ్(22) వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసేవాడని, మంగళవారం రాచరతి బయటకు వెళ్లి వస్తానని చెప్పిన దుర్గేశ్ బుధవారం తెల్లవారుజాము వరకు ఇంటికి రాలేదని, ఈనేపథ్యంలో నారాయణపూర్ గ్రామంలోని ఎడ్ల లింగారెడ్డి వ్యవసాయ బావి వద్ద ఉన్న చింతచెట్టుకు ఉరివేసుకుని మృతిచెందినట్లు సమాచారం తెలియడంతో సంఘటన స్థలంవద్దకు కుటుంబ సభ్యులు వెళ్లి చూసి దుర్గేశ్‌గా గుర్తించారు. కాగా, తన కుమారుడు మృతిపై అనుమానంతో విచారణ జరిపి న్యాయం చేయాలని తల్లి వద్ది భాగ్య పోలీసులను కోరడంతో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

## లక్ష్యం పెద్దదిగా ఉండాలి

**-కేయూ వీసీ ఆచార్య టి.రమేష్**

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 15 (ప్రభాతవార్త) :*



లక్ష్యం పెద్దదిగా ఉండాలని కేయూ వీసీ ఆచార్యతాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బయో టెక్నాలజీ విభాగ పోస్ట్ డాక్టోరల్ పరిశోధకుడు డాక్టర్ జోగం ఫణికాంత్‌కు న్యూఢిల్లీలోని డీఎస్‌టీ వారి సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డు అమెరికా సంయుక్తరాష్ట్రంలోని న్యూయార్క్ లో ఈనెల 29నుంచి డిసెంబరు 2వ తేదీల మధ్య జరుగు అంతర్జాతీయ సదస్సులో ప్లాంట్ జీనోమిక్స్, సిస్టమ్స్ బయాలజీ అండ్ ఇంజనీరింగ్ అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించడానికి ట్రావెల్ గ్రాంట్ వచ్చిన సందర్భంలో వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఫణికాంత్‌ను అభినందించారు. లక్ష్యం, ఆలోచన పరిధి విస్తృతంగా ఉండాలని, అవకాశాలు చాలా ఉన్నాయని అందిపుచ్చుకున్న వారికే అవి లభిస్తాయని అన్నారు. విశ్వవిద్యాలయ పేరు ప్రతిష్ఠలు పెంపు చేయాలని అన్నారు. ఈసందర్భంగా పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ఫణికాంత్‌ను అభినందించారు. డాక్టర్ ఫణికాంత్ సీఎస్ఐఆర్ పోస్ట్ డాక్టోరల్ ఫెల్లోగా విభాగ సహ ఆచార్యులు డాక్టర్ ఏవి.రావు పర్యవేక్షణలో పనిచేస్తున్నారు.

## సజావుగా పోలింగ్ నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల పరిశీలకులు అభయ్ నందన్ అభస్తా, ఎన్నికల వ్యయ పరిశీలకులు కౌశిక్ రాయ్, పోలీస్ పిరశీలకులు అమిత్ కుమార్‌లతో కలిసి సంబంధిత అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్నికల నోడల్ అధికారులు, పాల్గొన్నారు.



## భగవాన్ బిర్సా ముండా పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఎంతో అవసరం

**-బీఏఎస్ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ పాయం రవివర్మ**

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



భగవాన్ బిర్సా ముండా 149వ జయంతి సందర్భంగా బుధవారం భద్రాచలం ఆదివాసీ సమితి(బీఏఎస్) కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత మార్కెట్ వద్ద బిర్సాముండా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ పాయం రవివర్మ మాట్లాడుతూ.. భగవాన్ బిర్సా ముండా పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఎంతో అవసరం అని అన్నారు. బ్రిటీష్ వారి నుండి భారతీయులకు విముక్తి కోసం బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జార్ఖండ్ అడవులలో ఉండి భీకర పోరాటం చేసిన భారతీయ ఆదిమ జాతుల స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పూనెం కృష్ణ దొర, ముఖ్య సలహాదారు పూనెం వీరభద్రం, సభ్యులు ఇర్ప శ్రీనివాస్, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి ఉపాధ్యక్షురాలు కొండ్రు సుధారాణి, మహిళా నాయకురాలు అట్టం కమల, అట్టం రామలక్ష్మి, మహిళలు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి అవసరం

**-జిల్లా విద్యాధికారి ఎం.వెంకటేశ్వర చారి**

*భద్రాచలం, (ప్రభాతవార్త):*

భద్రాచలం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా జిల్లా విద్యాధికారి సందర్శించారు. పాఠశాలలో నిర్వహించబడుతున్న తరగతులను, ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో పిల్లల రిజిస్ట్రేషన్‌ను పరిశీలించారు. పిల్లల రోజువారి షెడ్యూల్‌ను అడిగి తెలుసుకున్నారు. 10 జీపీఏ సాధించేందుకు విద్యార్థులు పక్కా ప్రణాళికతో అభ్యసన చేయాలని, దీనికి అనుబంధంగా ఉపాధ్యాయులు నిరంతర విద్యా బోధనను అందించి, అధిక ఉత్తీర్ణతకు కృషి చేయాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం నుండి ఫేష్ రికగ్నేషన్ యాప్ ద్వారా పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి నమోదవుతారని, దీని ద్వారా ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేకమైన యూనిక్ ఐడెంటిఫికేషన్ లభిస్తుందని, ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణలో కూడా ఈ పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబరు ప్రాధాన్యతను సంతరించుకొని ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అటెండన్స్ రిజిస్టర్‌లను పరిశీలించి, దానికి అనుగుణంగా ఎఫ్ఆర్ఎస్ యాప్‌లోని విద్యార్థుల రిజిస్ట్రేషన్‌ను కూడా తనిఖీ చేశారు. జిల్లా విద్యా శాఖ కోఆర్డినేటర్‌లు జె.అన్నామని, ఎస్‌కే.సైదులు, ఎన్.సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలంలోని శాంతినగర్, కూనవరం రోడ్డు, కొత్తపేట కాలనీ, మెడికల్ కాలనీ, సుభాష్ నగర్ ఏరియాలలో మెయింటినెన్స్ పనుల దృశ్య విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ భద్రాచలం ఏడీఈ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ పనులు కొనసాగుతాయని, ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలివేయడం జరుగుతుందని అన్నారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

## నూతన జీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన దోసపాటి

అశ్వాపురం,నవంబర్15,ప్రభాతవార్త.



భారజల కర్మాగారం నూతన జనరల్ మేనేజర్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జగ్గారావును మంగళవారం దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు,శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రేగా

అశ్వాపురం,నవంబర్15,ప్రభాతవార్త.



ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందిన మిట్టగూడెంకు చెందిన వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి కుటుంబసభ్యులను బుధవారం ప్రభుత్వవిప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పరామరి ్శంచారు. ఈ సందర్భంగా మృతుడి చి త్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దైద నారాయణరెడ్డి జాలె రామకృష్ణారెడ్డి ఈదర సత్యనారాయణ బొక్క సాంబశివరెడ్డి గజ్జెల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు ఖర్చును రిజిస్టర్లో నమోదు చేయాలి

**-పినపాక ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఎస్.హరికిషోర్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15 :

ప్రతి రోజు ఎంత ఖర్చు పెడుతున్నారో ఖచ్చితంగా అభ్యర్థులు రిజిస్టర్లో నమోదు చేయాలని పినపాక ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఎస్.హరికిషోర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్తో కలిసి ఎన్నికల బరిలో నిలిచిన 18 మంది అభ్యర్థులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి అభ్యర్థి ఖర్చు రూ.40లక్షలు మించకూడదన్నారు. 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు హోం ఓటింగ్ ప్రతి ఇంటికి వెళ్లి ఓటు వేయించడం జరుగుతుందన్నారు. దేశంలోనే హోం ఓటింగ్ మొదటి సారి అని అన్నారు. ఈ సమావేశంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎలక్షన్ సెల్ కె.నాగరాజు, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పంట కోత ప్రయోగం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15 :



మణుగూరు మండల కేంద్రంలోని మల్లారం గ్రామంలో ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పంట కోత ప్రయోగం నిర్వహించారు. మల్లారం గ్రామంలోని సర్వే నెం.49లో గల కారం ముత్తయ్య వరి పొలంలో ప్రయోగాన్ని నిర్వహించగా ఎకరాకు 25 బస్తాలు వచ్చినట్లు జిల్లా ప్రణాళిక అధికారి తెలిపారు. పంట దిగుబడి అంచనా వేయుటడంతోపాటు తద్వారా భవిష్యత్తు ఆహార నిల్వలు, ఉత్పత్తి అంచనాలు వేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, ఏఎస్వో విజయలక్ష్మీ పండిట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల రోజు బయటి వ్యక్తులకు ఆశ్రయం కల్పింస్తే కఠిన చర్యలు

**-మణుగూరు సీఐ ఏ.రమాకాంత్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15 :




ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున ఆరోజు వేరే ప్రాంతానికి చెందిన ఇతర వ్యక్తులకు ఎవరైనా ఆశ్రయం కల్పిస్తే కఠిన చర్యలు ఉంటాయని మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ అన్నారు. ఆయన బుధవారం తన సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాల సమీపంలోని పోలీసు శాఖ తరుపున నిబంధనలు, చర్యలు వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఉన్న ఇళ్లలో ఉండే వారి వివరాలు సేకరించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. పోలింగ్ జరిగే రోజు వేరే ఇతర వ్యక్తులు ఇక్కడి ఇళ్లల్లో ఆశ్రయం కల్పించడానికి అనుమతులు లేవన్నారు. పోలింగ్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండేవారు విషయాన్ని గమనించి నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఎవరైనా ఆశ్రయం కల్పించినట్లయితే సదరు ఇంటి యాజమానిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వసతి గృహంలో వైద్య శిబిరం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15 :



మణుగూరు పీహెచ్సీ ఆధ్వర్యంలో బుధవారం ఎంజీపీటీబీసీఆర్ గర్ల్స్ వసతి గృహం నందు హెల్త్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ శివకుమార్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దోమలు కుట్టకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. జానకీ, రాంప్రసాద్, అనసూర్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు సమర్థవంతంగా నిర్వహించాలి

**- ఎస్ఎంవో శ్రీధర్ ఆచార్యులు**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15 :



స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు సమర్థవంతంగా నిర్వహించాలని ఎస్ఎంవో శ్రీధర్ ఆచార్యులు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు, పినపాక, అశ్వాపురం మండలాల్లో పర్యటించి పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల పాఠ్యబోధన తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు అభ్యాసన చేసిన అంశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్జీ శ్రీనివాసరెడ్డి, వీరస్వామి, కోటేశ్వరరావు, రవికుమార్, కొమురం నాగయ్య, నాగశ్రీ, బాస్కర సూరి తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు అభ్యర్థులు ఉపసంహరణ

**పినపాక ఎన్నికల బరిలో 18 మంది అభ్యర్థులు**

**-పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15 :



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గంలో నామినేషన్ వేసిన అభ్యర్థుల్లో 22 మంది ఉంగా ఇందులో నలుగురు అభ్యర్థులు ఉపసంహరించుకున్నట్లు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ బుధవారం తెలిపారు. పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల బరిలో 18 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లుగా ఆయన తెలిపారు. ఇటీవల నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు పూనెం రంగయ్య, వర్స శ్రీనివాస్, బట్ట విజయ్గాంధీ, మాలోతు సువర్ణలు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఏఆర్వో రాఘవరెడ్డి, ఎలక్షన్ సెల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ విద్రోహ శక్తులకు సహకారం అందించవద్దు

**-ఏడూళ్ల బయ్యారం సీఐ శివప్రసాద్**

పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 15 :

సంఘవిద్రోహ శక్తులకు సహకారం అందించవద్దని ఏడూళ్ల బయ్యారం సీఐ శివప్రసాద్ అన్నారు. ఆయన బుధవారం మండలంలోని వలస ఆదివాసీ గొత్తికోయ గ్రామం సుందరయ్యనగర్ను సందర్శించి అక్కడి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశించినట్లయితే స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. సంఘ విద్రోహ శక్తులకు ఎటువంటి ఆశ్రయం, సహాయ, సహకారాలు అందించవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద సంఘటనలు ఎదురైనప్పుడు వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్య తలెత్తిన స్థానిక పోలీసులను సంప్రదించి సమస్య పరిష్కారానికి సహకరించాలని ఆయన అన్నారు. ఎస్సై సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# సీ విజిల్ యాప్‌ను ప్రతీ ఒక్కరూ కలిగి ఉండాలి: కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*

ఎన్నికల ఉల్లంఘన మరింత పటిష్టంగా అమలు చేసేందుకు ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ప్రతీ ఒక్కరూ సీ విజిల్ యాప్ కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్దులకు, దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటుహక్కు వినియోగం, ఓటరు స్లిప్పులు పంపిణీ, సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సీ విజిల్ యాప్‌ను బూత్‌స్థాయి అధికారులు, పార్టీల ఏజెంట్లు తప్పని సరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని అన్నారు. సీ విజిల్ యాప్‌లో ఉల్లంఘనలపై ఏ విధంగా ఫిర్యాదు చేయాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల సంఘం 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్దులకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులతో



బాధపడుతూ మంచానికి పరిమితమైన వ్యక్లుకు ఫారం 12డీ ద్వారా ఇంటి నుంచే ఓటుహక్కు వినియోగానికి అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ కేటగిరికి చెందిన వ్యక్తులు ఓటుహక్కు వినియోగం సమాచారాన్ని ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ద్వారా పోటీ చేసే అభ్యర్థులకు ముందస్తు సమాచారాన్ని అందించనున్నట్లు చెప్పారు. బూత్‌స్థాయి అధికారులు పంపిణీ చేసిన ఓటరు స్లిప్పులతో ఎన్నికల సంఘం సూచించిన 15 రకాల గుర్తింపు కార్డులతో ఓటుహక్కు వినియోగించుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు ఆలీం, కుసుమకుమారి, రాజకీయ పార్టీల నుంచి బీఎస్పీ నాయకులు ఆనందరావు, బీజేపీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, సీపీఐ నుంచి సలిగంటి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్లను అందజేసిన సీఐ

*కొత్తగూడెం క్రైం, నవంబర్ 15 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఏడాది ఆగస్టు 8వ తేదీన కిరణ్‌కుమార్ అనే వ్యక్తి తన మొబైల్‌ను కూలీలైన్‌లో పోగొట్టుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అదే విధంగా గత నెల 25వ తేదీన కొత్తగూడెం రైల్వేస్టేషన్ ఏరియాకు చెందిన శివరాం అనే వ్యకినత కూడా త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో తన మొబైల్ పోయిందని ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన పోలీసులు వెంటనే వారి మొబైల్స్‌ను కనుగొన్నారు. దీంతో బుధవారం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ మురళీ చేతుల మీదుగా వారికి ఈ మొబైల్స్‌ను అందించారు.

## మోటార్ సైకిల్ దొంగ అరెస్టు

*కొత్తగూడెం క్రైం, నవంబర్ 15 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఉత్తర్వుల మేరకు ఈ నెల 14వ తేదీన ఉదయం పాత డిపో సెంటర్ వద్ద మహిళా ఎస్సై విజయకుమారి తన సిబ్బందితో ఎన్నికల విధుల్లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఆ సమయంలో అనుమానాస్పదంగా ఒక వ్యక్తి బైక్‌పై వస్తుండగా అతన్ని ఆపారు. అయితే తప్పించుకునేందుకు సదరు వ్యక్తి ప్రయత్నించగా పోలీసులు పట్టుకొని విచారించారు. బైక్ దొంగలించానని తన పేరు మూల కృష్ణారెడినడ అని, గార్ల బయ్యారం గ్రామానికి చెందిన వాడినని అన్నారు. అంతేకాకుండా అతనిపై 22 కేఉసులు ఉన్నాయని, అందులో గార్ల బయ్యారం పీఎస్‌లో 4 కేసులు, కొత్తగూడెం 2టౌన్‌లో 2 కేసులు, కొత్తగూడెం త్రీటౌన్‌లో 1 కేసు, ఖమ్మం 2టౌన్‌లో 5 కేసులు, ఖమ్మం రూరల్‌లో 4 కేసులు, పాల్వంచ పట్టణంలో 1 కేసు, బూర్గంపాడులో 1 కేసు, బషీరాబాద్‌లో 1 కేసు ఉన్నాయని మోటార్ సైకిల్‌ను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని నింధితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మురళి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిని వారిని పరామర్శించిన లగడపాటి

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 15 - ప్రభాతవార్త:*



మండలంలోని లోతువాగు వద్ద రోడ్డు ప్రమాదానికి గురైన క్షతగాత్రులను శ్రీనగర్‌కాలనీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ చంద్ బుధ వా రం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైదనయం అందించాలని డాక్టర్లను కోరారు. తలకు తీవ్రగాయాలు అయిన కుర్సం సాయిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. గాయపడిన వారిలో కుర్సం సాయి, మెట్ల కిరణ్, గోపీ ఉన్నారు.

## ఆటో పల్టీ...మహిళ మృతి

### -పలువురికి తీవ్ర గాయాలు

*ములకలపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త :*



వెనుక నుంచి వచ్చిన ఆటో మరో ఆటోను పల్టీ కొట్టగా మహిళ మృతిచెందగా...పలువురికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ కుంటినాగులగూడెం సమీపంలో బుధవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన పలువరు బయ్యారంలో ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు ప్యాసింజర్ ఆటోను కిరాయికి మాట్లాడుకుని బయలుదేరి వెళ్లారు. ఈ క్రమంలో కుంటినాగులగూడెం శివారులో ఆటోను వెనుక నుంచి వస్తున్న మరో ఆటో ఢీకొట్టగా ముందున్న ఆటో ఒక్కసారిగా పల్టీకొట్టింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణీస్తున్న ఊరబెద్ది నాగమణి(38) కిందపడి అక్కడికక్కడే మృతిచెందగా అందులో ప్రయాణీస్తున్న పలువురికి తీవ్రగాయాలయ్యాయి. గాయాలైన వారిలో గొల్ల భద్రమ్మ, ఊరబెద్ది వెంకటలక్ష్మి, ఊరబెద్ది లక్ష్మి, పాచం రమాదేవిలతో పాటు మరికొందరు గాయపడ్డారు. గాయాలైన వారిని స్థానికులు హుటాహుటీన అంబులెన్స్‌లో కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. ఆటోప్రమాదంలో మృతిచెందిన నాగమణికి భర్త సైదులు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉంటే ప్రమాదవిషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే మెచ్చా అక్కడకు వెళ్లి నాగమణి మృతదేహానికి నివాళులర్పించారు. గాయపడిన వారిని బీఆర్ఎస్ నాయకులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

## మణుగూరులో చోరీ

*మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, నవంబర్ 15 :*



మణుగూరు పట్టణంలో బుధవారం రెండు ఇళ్లలో దొంగలు చోరికి పాల్పడ్డారు. మణుగూరు పట్టణంలోని సుందరయ్య నగర్, శ్రీశ్రీ నగర్ ప్రాంతాల్లో బుధవారం పట్టపగలే దొంగలు తాళం వేసిన ఇండ్లలోకి చొరబడి చోరికి పాల్పడటంతో సమాచారం తెలుసుకున్న మణుగూరు పోలీసులు ఇండ్లను పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు. చోరి జరిగిన ఇండ్లలో సుమారు 12 తులాల వరకు బంగారం దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది.

## విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి

### -పినపాక ఎంపీవో వెంకటేశ్వరరావు

*పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 15 :*



ప్రతి గ్రామపంచాయతీలో కార్యదర్శులు విధి నిర్వహణ పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పినపాక ఎంపీవో వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం మండలంలోని పాతరెడ్డిపాలెం, వెంకట్రావ్‌పేట, జగ్గారం, ఏడూళ్ల బయ్యారం గ్రామ పంచాయతీల్లో పర్యటించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పని తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రతి పంచాయతీలో బాధ్యతాయుతంగా సిబ్బంది పనులు చేయకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రోజు 5 నుండి 6 గ్రామ పంచాయతీల్లో స్వయంగా పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు అశోక్, ఆదినారాయణ, జయపాల్‌రెడ్డి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న జిల్లా కోర్టు ఏవోకు సన్మానం

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*

బదిలీపై వెళ్తున్న జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ గడ్డం అనీతారాణికి జిల్లా కోర్టులో న్యాయవాద ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా జడ్జి పాటిల్ వసంత్, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సుచరితలు ముఖ్య అతిథులుగా పాల్గొని శాలువ కప్పి సన్మానించారు. న్యాయవాద ఉద్యోగుల సంఘం న్యాయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాంశెట్టి రమేష్, డీకొండ రవికుమార్, లగడపాటి సురేష్, మల్లికార్జున్, మీనాకుమారి, ప్రమీల, శ్రీరంగం రామకృష్ణ, సత్యనారాయణ, న్యాయవాద గుమస్తాల సంఘం అధ్యక్షుడు కృష్ణ పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి



గార్ల, నవంబర్15 ప్రభాతవార్త: అనేక సంవత్సరాలుగా వ్యవసాయ, కార్మికవర్గాల, బడుగు, బలహీనవర్గాల, అభ్యున్నతి కోసం పోరాడి సమస్యల పరిష్కారం కోసం పోరాటపటిమ కలిగిన నాయకుడు దుగ్గికృష్ణను ఆశీర్వదించాలని సిపిఎం రాష్ట్రకమిటి సభ్యులు పి.సోమయ్య అన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తు నియంత పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఎన్నికల్లో గెలుపుకోసం అమలుకు సాధ్యంకాని పథకాలను అమల్లోకి తెస్తామని మాయమాటలతో ఓట్లకోసం ప్రజల్లోకి వస్తున్నారని, ప్రజలు ఓటుతో సరియైన బుద్దిచెప్పాలని కోరారు. ప్రధానపార్టీల తరుపున నిలబడిన వారు గెలవకముందు ఒకపార్టీ గెలిచాక మరోపార్టీ పార్టీలోకి మారుతు నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెడుతున్నారని విమర్శించారు. ప్రజాసమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుకలను అవకాశం ఇవ్వాలని కోరారు. కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, జిల్లా కమిటి సభ్యులు కుంట ఉపేందర్, కందునూరి కవిత, భూక్య హరినాయక్, మండల నాయకులు రామారావు, వెంకటేశ్వర్లు, నాగమణి, అలవాల సత్యవతి, ఇమ్మడి గోవిందు, బాగం లోకేశ్వరావు, కందునూరి ఉమామహేశ్వరావు, కందునూరి ఈశ్వరలింగం, ఉపేందర్‌రెడ్డి, ఎల్లయ్య, శ్రీను, మల్లయ్య, రమా, కామేపల్లి మండల కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి...

కారేపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త : ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటరుకు కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనదని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామా నాయక్ బుధవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో ఖమ్మం జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటీడీఏ పీవో ఆదేశానుసారంగా విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాజ్యాంగం మనకు కల్పించిన ఓటును డబ్బు, మద్యానికి ఓటు అమ్ముకోకుండా వినియోగించుకోవాలన్నారు. కుల,మత జాతి, భాష అనే బేధం లేకుండా పౌరులందరికీ భారత రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందన్నారు. ఓటు ప్రాముఖ్యత అనే అంశం మీద వ్యాసరచన చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి నారాయణ, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లుకు మదన్‌లాల్ నివాళులు



వైరా,నవంబర్15,ప్రభాతవార్త: వైరా మండలం కెజి సిరిపురం గ్రామంలో చప్పిడి వెంకటేశ్వర్లు బుధవారం హార్ట్ఎటాక్‌తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బానోతు మదన్‌లాల్ వారి గృహానికి వెళ్ళి చప్పిడి వెంకటేశ్వర్లు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు వితరణ

వైరా,నవంబర్15,ప్రభాతవార్త: వైరా కళావేదిక తల్లపురెడ్డి వీరభద్రారెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా కొండకొడిమ, ఖానాపురం, గొల్లెనపాడు, వల్లాపురం, అష్టగుర్తి, గోవిందాపురం, గన్నవరం ప్రాథమిక యుపిఎస్ స్కూల్‌లో పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు నోట్‌బుక్స్, పెన్నులు అందించినందుకు గాను గొల్లెనపాడు ఉపాధ్యాయులు కృతజ్ఞతగా వారికి శాలువా కప్పి సన్మానించారు.

## దివ్యాంగుల సౌకర్యాలపై కరపత్రాల ఆవిష్కరణ



మహబూబాబాద్, నవంబర్15, ప్రభాతవార్త: అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ముద్రించిన కరపత్రాలను జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంకతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. అర్హులైన దివ్యాంగ ఓటర్లకు 12డి ద్వారా ఇంటి వద్ద ఓటు వేసే సదుపాయం కల్పించడం జరిగిందని అదేవిధంగా పోలింగ్ కేంద్రాల వద్ద వీల్‌చైర్స్ ఏర్పాటు చేశామన్నారు. దివ్యాంగులకు, వృద్ధులకు సహాయకులుగా వాలంటీర్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. అందులకు బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ పేపర్‌తో పాటు ఈవీఎంతో గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం, ఓటు వేయడంలో ప్రత్యేక వరుస ప్రాధాన్యత కల్పించడం వంటివి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దివ్యాంగులు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని అత్యధికశాతం ఓటింగ్ నమోదయ్యేందుకు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ అధికారిని వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

## వన సమారాధన పోస్టర్ ఆవిష్కరించిన సిఐ



అశ్వారావుపేట రూరల్, నవంబరన 15 ప్రభాతవార్త: కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని మండల పరిధిలోని వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించతలపెట్టిన కారీక వనభోజనాల పోస్టర్‌ను సిఐ కరుణాకర్ ఆవిష్కరించారు. వన సమారాధన 9వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఈనెల 26వ తేది ఆదివారం ఆలయంలో కార్తీక వన సమారధనకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం పోస్టర్ ఆవిష్కరించి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమిని ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సభకు తరలి రావాలి



దమ్మపేట, నవంబర్ 15 ప్రభాతవార్త: ఈనెల 18వ తేదీన హైదరాబాద్‌లో జరిగే సభకు మండలం నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కోశాధికారి కొలికపోగు కాంతారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. హైదరాబాద్ క్లాసిక్ గార్డెన్ కంటోన్మెంట్‌లో జరిగే సభకు కేంద్ర మంత్రి అమిత్‌షా హాజరౌతున్నారని కావున ప్రతి ఒక్కరూ డ్రెస్ కోడ్ పాటించి సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త: ఈ నెల 16వ తేదీన ముజ్జుగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ నందు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు నేలకొండపల్లి మండల విద్యుత్‌శాఖ ఏఈ కే.రామారావు బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ముజ్జుగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ లోని 3.15 ఎం.వి.ఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తొలగించి వేరొక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసే మార్పిడి పనుల వల్ల ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఆయన చెప్పారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## 16 నుండి ఓటర్ స్లిప్‌ల పంపిణీ

మహబూబాబాద్, నవంబర్15, ప్రభాతవార్త: ఈ నెల 16నుండి జిల్లాలోని డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లోని ఓటర్లందరికి ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో సంబంధిత రిటర్నింగ్ అధికారి నాయకత్వంలో సెక్టోరల్ అధికారి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల సహకారంతో బిఎల్‌వోల ద్వారా ప్రతి ఓటరుకు చేరే విధంగా ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ పంపిణీ కోసం జిల్లా పౌరసరఫరాల అధికారి బి.రాజేందర్ సెల్.నెం.8008537939ను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. గతంలో ఉన్న ఫోటో ఓటర్ స్లిప్ స్థానంలో ఓటరు సమాచార స్లిప్‌లను ఓటర్లకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ ప్రక్రియకు సంబందించి పై అధికారిని లేదా అభ్యంతరాల కోసం 1950 కాల్‌సెంటర్‌ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల తహశీల్దారు పవన్‌కుమార్, సిబ్బంది రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### పోటీ నుండి ముగ్గురు నామినేషన్లు ఉపసంహరణ

మరిపెడ, నవంబర్15, ప్రభాతవార్త: స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ నుండి ముగ్గురు నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సింహారావు తెలిపారు. బుధవారం మాట్లాడుతూ ఎమ్మెల్యే బరిలో మొత్తం 19మంది నామినేషన్‌లు వేయగా 4నామినేషన్‌లు తిరస్కరణకు గురికాగా బుధవారం స్వతంత్ర అభ్యర్థులు మాలోతు నెహ్రూనాయక్, చారు మంజుధర్, భూక్య బాలాజీలు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు. మొత్తంగా 14నామినేషన్‌లు పోటీలో ఉన్నట్లు తెలిపారు.

### ఆదివాసి పోరాటాలకు స్ఫూర్తిదాత బిర్సాముండా




మహబూబాబాద్, నవంబర్15, ప్రభాతవార్త: ఆదివాసి పోరాటాలకు స్ఫూర్తిదాత బిర్సాముండా అని గిరిజన సామాజిక చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం బిర్సాముండా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జార్ఖండ్ రాష్ట్రంలోని పులిహట్ అడవి ప్రాంతంలో జన్మించిన బిర్సాముండా చిన్నతనం నుండే బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాడన్నారు. జార్ఖండ్, ఒడిస్సా, బీహార్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ తదితర రాష్ట్రాల్లో ఆదివాసులను ఏకం చేసి సాయుధపోరాటాలు నిర్వహించిన యోధుడని కొనియాడారు. భూమి, భుక్తి, గిరిజనుల విముక్తి కోసం అలుపెరుగని పోరాటాలు చేశారని తెలిపారని పార్లమెంట్ ఆవరణలో బిర్సాముండా విగ్రహన్ని నెలకొల్పారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుద్దెల రామ్మూర్తి, నాయిని సురేష్, పివైఎల్ నాయకుడు ఫైండ్ల యాకయ్య, పొలెపాక వెంకన్న, మంద శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం

తల్లాడ, నవంబర్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో అయ్యప్పలు శబరిమలైకు వెళుతుండగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయ్యప్పల దీక్ష అనంతరం అయ్యప్పలు పెద్ద సంఖ్యలో శబరిమలైకు వెళుతుండగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తనయులు భార్గవ్ తేజలతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్తారెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం అర్చకస్వామి అమరవాది గోపాలకృష్ణమాచార్యులు కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత



విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## భద్రాద్రిలో భారీగా అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఎక్సైజ్ కమీషనర్ జ్యోతిబుద్దా ప్రకాష్ ఉత్తర్వుల ప్రకారం, ఖమ్మం ఎక్సైజ్ డీసీ జనార్ధన్‌రెడ్డి, ఏసీ గణేష్ ఆదేశాలనుసారి ఏఈఎస్ తిరుపతి ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నెల్లిపాక రోడ్‌లోని ఇండియన్ ఆయిల్‌బంక్ వద్ద వాహన తనిఖీలు చేయగా మహారాష్ట్రలోని లాతూరుకు చెందిన అల్లభక్ష నజీర్, హీన అమీర్‌షేక్ అనే మహిళ ఏపీ09బీవై4777 అనే నెంబర్ గల స్కూడలోవర్ కారులో గంజాయిని రవాణా చేస్తూ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ వద్ద పట్టుపడినట్లు సీఐ వై.సర్వేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా ఒడిస్సా రాష్ట్రంలోని మల్కానగిరిలో గంజాయిని కొనుగోలు చేసి దానిని స్కూడా కారులో వెనుక సీటు భాగంలో ప్రత్యేకంగా అర ఏర్పాటు చేసి దానిలో గంజాయి ప్యాకెట్లను అమర్చి తరలిస్తున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుండి 102 కేజీల ఎండు గంజాయి, రవాణాకు ఉపయోగించిన కారు, 4 మొబైల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పట్టుకున్న వాటి విలువ సుమారు రూ.28,90,000 ఉంటుందని పేర్కొన్నారు.

## ఆయుర్వేద వైద్యంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**-పాత నారాయణరావుపేటలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆయుర్వేద వైద్యంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆయుర్వేద వైద్య చికిత్సల వల్ల ఎన్నో వ్యాధులను పారద్రోలవచ్చని ఆర్లగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డా.ఈ.ఉషారాణి ప్రజలకు తెలిపారు. మండల పరిధిలోని పాతనారాయణరావుపేట గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం నందు ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ఉషారాణి వైద్యశిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ .. ఆయుర్వేద వైద్యచికిత్సల ద్వారా ఎన్నో రకాల వ్యాధులను అరికట్టవచ్చని, కీళ్ళవాతం, గ్యాస్ ట్రబుల్, అజీర్ణం, చర్మవ్యాధులు, స్త్రీ సంబంధించిన వ్యాధులు, రక్తహీనత, పుండ్లు, మెడనొప్పులు, కిడ్నీ రాళ్ళు, మలబద్ధకం, జలుబు, దగ్గు, ఆయాసం, జ్వరం, తదితర వ్యాధులకు ఆయుర్వేద చికిత్సలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని ఆమె ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యశిబిరానికి వచ్చిన 60 మంది ప్రజలకు వైద్యచికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యశాల సిబ్బంది ఎన్‌సీఎస్ ఈశ్వరి, ఏఎన్ఎం సరోజిని, ఆశావర్కర్ నాగమణి, స్థానిక అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని బాధితరాలు కుటుంబాన్ని ఆదుకున్న మానవ హక్కుల సంఘం



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ అనుమానాలు శ్రీనివాస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిస్ట్రిక్ అధ్యక్షురాలు కుంజా వీరభద్రమ్మ ఆధ్వర్యంలో బుధవారం బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీలో గల ఎస్టీ కాలనీకి చెందిన వరుస ఆదిలక్ష్మి, పాపారావుల కుమార్తె కృప కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం, నిత్యవసర సరుకులు ఆ బీద కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు వీరభద్రమ్మ మాట్లాడుతూ.. మానవ హక్కుల సంఘం నుండి ఎంతో మంది బీద కుటుంబాలకు ఆర్థిక సహాయంతో పాటు, సేవా కార్యక్రమాలు, సహాయ సహకారాలు అందించడమే మా ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం కార్యవర్గ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, జై బాబు, ఎం.రమేష్, లక్ష్మయ్య, ఎస్.లక్ష్మీనర్సు, గ్రామ పెద్దలు తాటి సహదేవుడు, కుంజా రామచంద్రం, పొడియం రవి, గుండె వీరాసవనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో ఘనంగా భద్రాద్రి రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఘనంగా జరిగింది. భద్రాచలం నుండి శ్రీరామప్రచార రథం బుధవారం జంగారెడ్డిగూడెం చేరుకుని అక్కడ భక్తుల నడుమ శ్రీస్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ముందుగా శ్రీరామప్రచార రథానికి జంగారెడ్డిగూడెం వాసులు నీరాజనం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంలో శ్రీసీతారాములను ఆశీనులను చేసి కళ్యాణ తంతును ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రాశస్త్యాన్ని వివరించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్రధారణ, శుభ ముహూర్తం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనంతో కళ్యాణ తంతు ముగిసింది. ఈ సందర్భంగా వేలాదిమంది జంగారెడ్డిగూడెం వాసులు శ్రీస్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి తరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం హెడ్‌కానిస్టేబుల్ టీ.కృష్ణయ్య మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామం సమీపంలో పెట్రోలింగ్ చేస్తుండగా మోటార్ సైకిల్‌పై వస్తున్న ఒక వ్యక్తి పోలీసులను చూసి కంగారు పడుతూ మోటార్ సైకిల్‌ను వెనక్కి తిప్పుకుని వెళ్తుండగా పోలీసులు అతడిని వెంబడించి పట్టుకున్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కిస్టారం తాలూక చంద్రుగూడెం గ్రామానికి చెందిన మిడియం జోగారావుగా గుర్తించారు. అతని వద్ద సుమారు రూ.1800ల విలువ చేసే 6 లీటర్‌ల నాటుసారాను స్వాధీన పరుచుకున్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో తక్కువ ధరకు కొని తెలంగాణ రాష్ట్రంలో నాటుసారాను విక్రయిస్తున్నట్లు నిందితుడు పోలీసులకు తెలిపారు. స్వాధీన పరుచుకున్న నాటుసారాను, మోటార్ సైకిల్‌తో పాటు నిందితుడిని అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటరు చైతన్య కళాజాత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: ఆవల నాగిరెడ్డి కాటన్ ఆధ్వర్యంలో రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల కేంద్రంలో బుధవారం కళాజాత నిర్వహించారు. డిపిఆర్‌ఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ తిరుమల చారి ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఓటర్‌ను చైతన్య పరిచేందుకు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఓటు హక్కును ఎందుకు వినియోగించుకోవాలో వివరంగా కళాకారులు తమ పాటలు ద్వారా ఓటర్లకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణను కాపాడాలని కోరారు. ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో యువకులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.





## అదనపు జిల్లా జడ్జి నీరజకు ఘన సన్మానం

కొత్తగూడెం లీగల్, నవంబర్ 15 - ప్రభాతవార్త: కొత్తగూడెంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేసి అదనపు జిల్లా జడ్జిగా పదోన్నతిపై కరీంనగర్‌కు వెళ్లిన నీరజను కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్‌పాటిల్ మాట్లాడుతూ... నీరజ సేవలను కొనియాడారు. తొలుత బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్ స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో రావిలాల రామారావు, దుండ్ర రమేష్, సాహు సంతోష్‌లాల్, మనోరమ, పీపీ పీవీడీ లక్ష్మీ, లావణ్య, న్యాయవాదులు అనుబ్రోలు రాంప్రసాద్, లక్కినేని సత్యనారాయణ, శాంత, కాంతయ్య, మహలక్ష్మీ, నల్లమల ప్రతిభ, శిరీష, రామస్వేత, సాహితీరాజు తదితరులు పాల్గొన్నారు.

# తుడుందెబ్బ ఆధ్వర్యంలో బిర్సాముండా జయంతి

**గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**

భారతీయ అటవీజాతుల స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 148వ జయంతిని తుడుందెబ్బ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో బిర్సా ముండా ఒక ప్రత్యేక వ్యక్తిగా నిలిచారన్నారు. ఆయన పోరాటాలకు గుర్తుగా భారత పార్లమెంట్ సెంట్రల్‌హాల్‌లో ఆయన చిత్రపటాన్ని ఉంచడం గొప్ప విషయమన్నారు. బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని ప్రధాని మోడీ ఆయన స్వగ్రామమైన హులిహాతుకు వెళ్లి కుటుంబ సభ్యులను కలవడం, నివాళుల ర్పించడం హర్షణీయమన్నారు. నేటి ఆదివాసీ సమాజం రాజ్యంగ హక్కుల కోసం



బిర్సా ముండా పోరాటాలను ఆదర్శంగా తీసుకొని పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు, జిల్లా, మండల అధ్యక్షులు బొల్లి సారయ్య, లింగాల కిరణ్‌కుమార్, మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# సంతలో ఎన్నికల ప్రచార హోరు

**గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**

గూడూరులో బుధవారం ఎన్నికల ప్రచారం హోరెత్తిపోయింది. బుధవారం గూడూరులో సంత కావడంతో ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులకు సంబంధించిన ప్రచారం జోరుగా కొనసాగింది. ఆయా అభ్యర్థులకు చెందిన ప్రచార వాహనాలు సంత జరిగే ప్రాంతంలో పొద్దంతా తిప్పుతూ మైకుల హోరుతో ముంచెత్తారు. కళాబృందాలు పాటలతో తమ ప్రచారం కొనసాగించాయి. సంతరోజు మండలంలోని దాదాపు అన్ని గ్రామాల నుండి ప్రజలు మండల కేంద్రానికి తరలివస్తారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేసారు. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల ప్రచారం సంతలో పోటాపోటీగా సాగింది. మరోవైపు ఇంటింటి ప్రచారం కూడా చేపట్టారు. ఆలయాల్లో పూజలు కూడా నిర్వహించారు. ఓ అభ్యర్థి సతీమణి కూడా ఇంటింటికి తిరిగి బొట్టు పెడు తూ ఓట్లను అభ్యర్థించారు. మొత్తానికి బుధ వారం సంతరోజు గూడూరులో ఎన్నికల ప్రచార హోరు ప్రజల చెవులు చిల్లులు పడేలా చేసింది.

# ఇండిపెండెంట్‌గానే బరిలో రమేష్‌నాయక్

### ఫలించని పార్టీ శ్రేణుల బుజ్జగింపులు

**గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**

మానుకోట అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఆ పార్టీ గూడూరు మండల అధ్యక్షుడు, మాజీ ఎంపిపి, ప్రస్తుత గూడూరు సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ ఎన్నికల బరిలో నిలిచే విషయంలో తన నిర్ణయం మార్చు కోలేదు. వేసిన నామి నేషన్‌ను ఉపసంహరి ంపజ సేందుకు పార్టీ శ్రేణులు, ఆయన అనుచరులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. రమేష్‌నాయక్ తన నామినేషన్ ఉపసంహరించుకోకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో కొనసాగుతున్నారు. ఇతనితో పాటు నామినేషన్ వేసిన పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, మండలంలోని రాములుతండాకు చెందిన నూనావత్ రాధ కాంగ్రెస్ శ్రేణులు, నాయకుల అభ్యర్థన మేరకు ఎట్టకేలకు తన నామినేషన్ ఉపసంహరించుకున్న ప్పటికీ రమేష్‌నాయక్



మాత్రం తన పట్టు వీడలేదు. రమేష నాయక్ నామి నేషన్ ఉప సంహరి ంపజేసేందుకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మండల పార్టీ ఇతర నాయకులు ఆయన నామినేషన్ వేసిన ప్పటి నుండి ప్రయత్నాలు ప్రారంభించి చివరగా ఈనెల 14న నేరుగా రమేష్‌నాయక్ ఇంటికే వెళ్లినప్పటికీ ఆ సమయంలో ఆయన అందుబాటులో లేకపోవ డంతో కుటుంబ సభ్యులతో మాట్లాడి బ్రతిమా లారు. ఎలాగైనా నచ్చచెప్పి ఆయన నామినేషన్ ఉపసంహరింపజే యాలని అభ్యర్థించి వెళ్లారు. అయినా తన మనసు మార్చుకోని రమేష్‌నాయక్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోకపో వడంతో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ తర్వాత అధికారులు బుధవారం సాయంత్రం ఇండిపెం డెంట్ అభ్యర్థిగా ఆయనకు ఎన్నికల గుర్తు కేటాయించారు. కాగా పార్టీ అభ్యర్థి గెలుపే తమకు ప్రధానమని ఇంతకాలం రమేష్‌నాయక్ వెంట ఉన్న పార్టీ నాయకులు అందరు దాదాపు మురళీనాయక్ వెంట ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. కాగా రమేష్‌నాయక్ కూడా స్వతంత్ర అభ్యర్థిగా ప్రజా క్షేత్రంలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. తన వెంట ఉన్న తన ఫాలోవర్స్, సానుభూతిపరుల సహకారంతో ఎన్నికల బరిలో ప్రత్యర్థులతో తలపడేందుకు వ్యూహ రచనకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తున్నది. కాగా మండలంలో ఇంతకాలంగా కాంగ్రెస్‌పార్టీకి అండగా నిలిచిన రమేష్‌నాయక్ ఎన్నికల బరిలో నిలవడం కాంగ్రెస్‌కు నష్టం చేస్తుందా? రెబల్‌గా మారినందుకు ఆయనపై పార్టీ క్రమశిక్షణాచర్య తీసుకోనుందా? అనే ప్రశ్నలు రాజకీయవర్గాల్లో ప్రధాన చర్చనియాంశంగా మారాయి.

# నేడు కాంగ్రెస్‌లోకి పిఏసిఎస్ చైర్మన్ చల్లా..?

### తన అనుయాయులతో పిసిసి సమక్షంలో చేరిక

**గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పుకునేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో తనకున్న విభేధాల నేపథ్యంలో బిఆర్ఎస్‌ను వీడుతున్నట్లు ప్రకటించిన లింగారెడ్డి తన అనుచరగణంతో గత నెల 29న బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.



మండలంలో బలమైన నాయకుడిగా పేరున్న లింగారెడ్డి బిఆర్ ఎస్‌ను వీడిన తర్వాత ఏ పార్టీలో చేరనున్నారోనన్న అంశంపై ఉత్కంఠ కొనసాగింది. లింగా రెడ్డిని తమ పార్టీలో చేర్చుకునేందుకు అటు బిజెపి, ఇటు కాంగ్రెస్ శ్రేణులు తమ ప్రయత్నాలు చేసినప్పటికీ ఇన్ని రోజులు ఆయన తటస్థంగా ఉన్నారు. కాగా చివరకు కాంగ్రెస్‌పార్టీవైపే ఆయన మొగ్గు చూపారు. వారం రోజులుగా స్థానిక ఆ పార్టీ నాయకులు లింగారెడ్డితో జరుపుతున్న మంతనాలు ఫలించాయి. ఈ క్రమంలో ఈనెల 16న తన అనుయాయులతో కలిసి హైదరాబాద్ తరలివెళ్లి అక్కడ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు అందుకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిసింది. మండలంలో ఇటీవల బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేసిన ఓ మాజీ ఎంపిటిసితో పాటు పలువురు నాయకులు కూడా లింగారెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిసింది.




## వాకర్స్ అసోసియేషన్ ఓటర్ అవగాహన ర్యాలీ




**గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**

గూడూరుకు చెందిన అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే సాధారణ ఎన్నికల్లో ప్రతి ఓటరు తన ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. గూడూరు అటవీశాఖ కార్యాలయం నుండి శివాలయం, గొల్లగూడెం, చంద్రుగూడెం మీదుగా బస్టాండ్ వరకు ఈ ర్యాలీని కొనసాగించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బాలునాయక్, గోపినాథ్, లక్ష్మణ్‌నాయక్‌లతో పాటు పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

## గూడూరులో గాడ్సే వర్థంతి




**గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య పోరాటం చేసిన గాంధీకే కాదు గాడ్సేకు కూడా అభిమానులున్నారు. గూడూరులో బుధవారం చోటు చేసుకున్న ఒక సంఘటనే దీనికి ఉదాహరణ. నాథూరాం గాడ్సే 74వ వర్ధంతిని గూడూరుకు చెందిన ఆయన అభిమాని చెవుల క్రాంతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈమేరకు గూడూరు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాడ్సే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాడ్సే ప్రతి హిందువుకు ఆత్మీయ బంధువన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతితో పాటు లింగేశ్వర్, రంజిత్ పాల్గొన్నారు.

# ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

**కేంద్ర ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్**

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 15, ప్రభాతవార్త*

ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, కేంద్ర ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని సికెఎం ఆస్పత్రి, పోచమ్మ మైదానం వద్ద ఆకస్మికంగా సందర్శించి ఫ్లైయింగ్ స్క్వాడ్ నిర్వర్తిస్తున్న విధులను పరిశీలించారు. ఈ



సందర్భంగా పోలీసు పరిశీలకులు మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆప్ కండక్ట్ నిఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించుటకు గట్టి నిఘా పెట్టాలని అన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిబద్ధతతో ఎన్నికల విధులను నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలకు పక్కగా పాటించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మదనయం ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం ఎన్నికల బందోబస్తు నిమిత్తం ఏనుమాముల మార్కెట్ యార్డులో ఉన్న కేంద్ర బలగాలను రాజేష్ కుమార్ కలిసి వారు రక్షణ కోసం నిర్వర్తిస్తున్న విధుల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి బోనాల కిషన్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి అజిత్ రెడ్డి, లైజన్ ఆఫీసర్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-భూపాలపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు**

*భూపాలపల్లి (గణపురం), నవంబర్ 15, ప్రభాతవార్త*

జరగబోయే ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భూపాలపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సిఆర్పిఎఫ్ పోలీసులతో భారీ కవాత్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలు



తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. ప్రజలను ఎవరైనా మద్యం, డబ్బులకు ప్రలోభాలకు గురి చేసిన పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. భారత రాజ్యాంగం సరైన నాయకున్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కును తీసుకురాగా ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు తెలిపారు. ఈకార్య క్రమంలో చిట్యాల సిఐ వేణు చందర్, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి ఎస్ఐలు మచ్చ సాంభమూర్తి, జే.రమేష్, సుధాకర్, శ్రీధర్, సిఆర్పిఎఫ్ ఎస్ఐ షారూక్ ఖాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రగతి భవన్‌లో ప్రజలకు ప్రవేశం లేదు..!

మొదటి పేజీ తరువాయి

ఉంటే ఏందీ లేకుంటే ఏంద న్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురించి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అర్ధనగ్న ప్రదర్శన చేసి చెప్పిండని, వీరిద్దరి భాగోతం గడిలో ఉన్న దొరకు తెలుసునని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రభుత్వంలో పేదలను ఆదుకునేందుకు సోనియమ్మ ఆరు గ్యారంటీలను ప్రకటించారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెలా





రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు ప్రతియేటా ఎకరాకు రూ.15వేలు,, రైతుకూలీలకు ప్రతి యేటా రూ.12వేలు, ఇల్లుకట్టుకునే ప్రతీ పేదవాడికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అంద చేస్తామన్నారు. కేసీఆర్ ఉంటే మీకు వచ్చే పెన్షన్ రూ.2వేలు కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడగోడితే రూ.4వేలు వస్తాయని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేయూత పథకం ద్వారా నెలకు రూ.4వేలు పెన్షన్ అందిస్తాం అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, నాయకులు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పది పరీక్ష ఫీజు గడువు పొడగింపు

*మహబూబాబాద్ రూరల్, నవంబర్15, ప్రభాతవార్త*

ఈ విద్యాసంవత్సరం మార్చిలో జరిగే పదోవతరగతి పబ్లిక్ పరీక్షల పరీక్ష ఫీజు గడువు డిసెంబర్ 2వరకు పొడగించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50ఆలస్య రుసుంతో డిసెంబర్ 12వరకు, రూ.200ఆలస్య రుసుంతో 21వరకు, రూ.500ఆలస్య రుసుంతో జనవరి 3వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉన్నట్లు ఆయన పెర్కొన్నారు. రెగ్యులర్ అభ్యర్థులు సబ్జెక్టుకు రూ.125చొప్పున చెల్లించాలని, ఫెయిల్ అయిన అభ్యర్థులు మూడు సబ్జెక్టుల కంటే తక్కువగా ఉంటే రూ.110, ఎక్కువగా ఉంటే రూ.125చెల్లించాలని, ఒకేషనల్ అభ్యర్థులు రూ.125తో పాటుగా రూ.60అదనంగా చెల్లించాలన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రూ.24వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.20వేల కంటే తక్కువగా ఉంటే వారికి ఫీజు మినహాయింపు ఉంటుందని వివరించారు. ఈ యెడాది యు డైస్ ప్లస్ నుండి ఎన్ఆర్ జనరేట్ అవుతుందని, స్కూల్ లాగిన్ నుండి చాలాన్ జనరేట్ తర్వాతనే ఫీజు చెల్లించాలని పెర్కొన్నారు. పూర్తి వివరాలకు ప్రధానో పాధ్యాయులు, విద్యార్థులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.బిఎస్ఈ. తెలంగాణ.గవ్. ఇన్ వెబ్సైట్‌ను సంప్రదించాలన్నారు.

# వ్యాదినిరోదక టీకాలు 100శాతం పూర్తిచేయాలి

*మహబూబాబాద్, నవంబర్15, ప్రభాతవార్త*



వ్యాదినిరోదక టీకాలు మహబూబాబాద్ జిల్లాలో 100శాతం టార్గెట్‌ను పూర్తిచేయాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి అంబరీష అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని ఇందిరానగర్, సిగ్నల్‌కాలనీ, గోపాల్‌నగర్ అంగన్వాడి కేంద్రాల్లోని హెల్త్‌సెంటర్‌లో వ్యాది నిరోదక టీకాల కార్యక్రమాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను 12వారాలలో నమోదు చేయాలని, గర్భిణీ స్త్రీలందరికి టిడి వ్యాక్సిన్ ఇప్పించాలన్నారు. అసంక్రమిత వ్యాదులు బిపి, షుగర్, హైపాటెన్షన్‌లను ప్రాథమిక స్థాయిలో గుర్తించి చికిత్స అందించాలన్నారు. అదేవిధంగా దోమల ద్వారా వచ్చే వ్యాదులు మలేరియా, చికెన్‌గునియా, డెంగ్యూ, ఫైలేరియా వ్యాదులను అరికట్టేందుకు ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్షయవ్యాదిని గుర్తించడానికి తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. రక్తహీనత వాళ్లని గుర్తించి ఐరన్ ఫోలిక్ టాబ్లెట్‌లను ఇప్పించాలని ఆరోగ్య కార్యకర్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, కెవి రాజు, డిపిఎం రుక్ముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులతో స్వీప్ ప్రచార కార్యక్రమ బైక్‌ర్యాలీ

*మహబూబాబాద్, నవంబర్15, ప్రభాతవార్త*




భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం స్వీప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ప్రభుత్వ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన బైక్‌ర్యాలీని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నుండి కోర్టు వరకు, అనంతరం బస్టాండ్ మీదుగా నర్సంపేట బైపాస్‌రోడ్డు నుండి ఐడిఓసికి చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఓటరు తమ ఓటుహక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని ప్లకార్డులను ద్విచక్ర వాహనానికి తగిలించు కొని ప్రచారం చేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం

*పరకాల, నవంబర్ 15, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ నాయ కత్వంలో పరకాల నియోజక వర్గంను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోట్లాది రూపా యల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద ప్రజలకు ఇచ్చిన ధర్మారెడ్డిని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 59వ బూత్ కన్వీనర్ పిట్ట రమేష్ ఆధ్వర్యలో బుదవారం ఆకులవాడ, పిట్టవాడ కాలనీల్లో కాలనీ వాసులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకే అని అన్నారు. ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి, కోట్లాది రూపాయలతో ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్‌మీడియా కన్వీనర్ బండి రమేష్‌గౌడ్, సల్మాన్, బాబురావు, మహిళలు పాల్గొన్నారు.